(సంపుటి - IV)



# హరినే అడుగరో ఆమాట

ఇది

ఎన్నుకొన్న అన్నమయ్య కీర్తనలకు

భావ దర్పణము





శ్రీరస్తు

శుభమస్తు అవిఘ్నమస్తు





# హరినే అడుగరో ఆమాట

(సంపుటి - II)

## ఎన్నుకొన్న అన్నమయ్య కీర్తనలకు

# భావదర్పణము

రచన

అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు

M.Tech.

# హరినే అడుగరో ఆమాట

(సంపుటి - IV)

మొదటి ప్రచురణ

**అక్టోబర్ 2014**

రచన

**అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు**

వెల : **అమూల్యం**

**ప్రతులకు :**

**ఫ్లాట్ నెం. 5, ప్లాట్ నెం. 61, సిద్ధార్థ నగర్,**

**హైదరాబాద్ - 38. ఫోన్ : 093930 21360**

**డి.టి.పి. ప్రింటింగ్ :**

**కె.వి.ఆర్.**

**98495 79345**





## అంకితము



కం॥ **పరమాత్ముడొక్కడేనని**
**శరణంటే చాలు మనని సంరక్షించున్**
**వరదుడు అతడే, తెలిసెను**
**సరి అంకితమిత్తుదీని సర్వేశ్వరుకున్**

**తా.**॥ మనల్ని పుట్టించి, రక్షించి, శిక్షించి చివరకు భక్షించేది కూడా పరమాత్మయే. పేరేదైనా ఆడ అయినా మగయైనా, జాతి మతము యేదైనా పరమాత్మ ఒక్కడే. మంచి ఆలోచన, మంచిమాట, మంచి నడవడి ఇవే ఆయన మననుంచి కోరుకునేది. “డబ్బు” కావలసింది మనకి ఆ సర్వేశ్వరునకు కాదు. ఆ పరమాత్మకే దీనిని అంకితమిస్తున్నాను.

# హరినే అడుగరో ఆమాట

**(సంపుటి IV)**

**ఎన్నుకొన్న అన్నమయ్య సంకీర్తనలకు భావదర్పణము**

## విషయ సూచిక


| క్ర.సం. | కీర్తన వివరము | సంపుటము/సంఖ్య | పేజి |
|---|---|---|---|
| 1. | అందుకందుకును సరి ఆతడే జాణ | XXVII/183 | 17 |
| 2. | అందుకే పో నిన్ను జూచి అలసేము | XVII/389 (పె.శృ) | 15 |
| 3. | అచ్చముగా శ్రీహరింక అడ్డమాడ వెఱతు | XV/167 (పె.అ) | 25 |
| 4. | అటమీద మరియేమి నావలలేదు | XV/79 (పె.అ) | 29 |
| 5. | అటుగాన శరణంటి | XV/435 (పె.అ) | 32 |
| 6. | అట్టివాడనకవే హరినీదాసులు | XV/9 (పె.అ) | 33 |
| 7. | అనాథుల గాచుట అలవాటే | XV/193 (పె.అ) | 12 |
| 8. | ఆచార్యుడొకడే యదినీకు నొప్పగించె | XV/310 (పె.అ) | 01 |
| 9. | ఆతుతు సంతోసపెట్టుటదియెఱుక | XV/81 (పె.అ) | 31 |
| 10. | ఇంక నిన్ను నేమనేది యెరిగితి | XXVII/98 | 26 |
| 11. | ఇటువంటినే నీకు యేమి బాంతి | XXVII/154 | 22 |
| 12. | ఇన్నాళ్ళూ నందునిందుయేమి | XV/114 (పె.అ) | 34 |
| 13. | ఇప్పటినుండి మాటలేల | XXVII/70 | 24 |
| 14. | ఇవి నమ్మి గర్వించనేమిటికి | XV/306 (పె.అ) | 06 |
| 15. | ఉన్నవారి దడవేనా వూరకే | XXVII/242 | 13 |
| 16. | ఎంచబోతే మావల్ల నీకేమున్నది | XV/176 (పె.అ) | 35 |
| 17. | ఎక్కడదాగగ వచ్చునింక | XV/389 (పె.అ) | 36 |
| 18. | ఎక్కడిమాటలు యేటివిచారము | XV/302 (పె.అ) | 14 |
| 19. | ఎదిటి పంతములెల ఇంటిలోనికి రారా | XXVII/129 | 08 |
| 20. | ఏకాంతమిట్టు దొరకె నికనేలే | XVII/377 (పె.అ) | 30 |
| 21. | ఏమిటివాడనిందులోను | XV/194 (పె.అ) | 09 |
| 22. | ఏల లోకులకు జూపేవింద్రాదుల | XV/342 (పె.అ) | 37 |
| 23. | ఓపికగలవారికి వొడినుండు | XV/195 (పె.అ) | 04 |
| 24. | కంభములో వెడలితివి కరిరాజవరద | XV/458 (పె.అ) | 38 |
| 25. | కాపులము నేమునీకు కర్తవు | XV/128 (పె.అ) | 16 |
| 26. | చదివేవి వేదములాచారము | XV/13 (పె.అ) | 39 |
| 27. | చెప్పబోతే బసలేదు శ్రీపతిదాసులు | XV/57 (పె.అ) | 40 |
| 28. | చెల్లుబడి కల్లలట చేతలవి | XV/188 (పె.అ) | 41 |
| 29. | నాతోనేమి చెప్పేరు నాటకపు మీసుద్దులు | XXVII/93 | 03 |
| 30. | నీకుబోదు నాకుబోదు నీవెట్టుసేసినా | XVII/388 (పె.శృ) | 21 |
| 31. | నీకేమిటికే కడమ నీకొరకునింత | XV/183 (పె.అ) | 23 |
| 32. | నీచేతిలో వారమిదే | XVII/370 (పె.శృ) | 11 |
| 33. | నీదాకావలెనా నిఖిలము | XV/164 (పె.అ) | 42 |
| 34. | నెలత భాగ్యము గాకనీకేమయ్యా | XVII/419 (పె.శృ) | 07 |
| 35. | నేనిక వెఱవను నీవు నాకు గలవు | XV/301 (పె.అ) | 18 |
| 36. | పడతులందరిలోనా బత్తి నాకే | XXVII/92 | 28 |
| 37. | పురుషోత్తమా అన్నిటిలోను | XV/385 (పె.అ) | 43 |
| 38. | పోయిన బంధములుటుపోవుగాక | XV/129 (పె.అ) | 02 |
| 39. | మరిదియనుచు ధర్మజుడు | XV/18 (పె.అ) | 44 |
| 40. | మఱియు మఱియు బలుమారు | XV/354 (పె.అ) | 45 |
| 41. | మరిగిన మీదనయ్యా మనమెంచుకొన్నట్లు | XXVII/266 | 19 |
| 42. | మానరాదు నీకింకమమ్ము గావవలె | XV/416 (పె.అ) | 46 |
| 43. | మాపుదాకా మాతోడ మాటలేటికి | XXVII/99 | 10 |
| 44. | రావయ్య మాఇంటికి రచ్చలో | XXVII/129 | 05 |
| 45. | వాదములేటికి వలసిన వారికి | XV/157 (పె.అ) | 47 |
| 46. | సులభమున నున్నది సుజ్ఞానము | XV/307 (పె.అ) | 20 |
| 47. | హరిబంట హరిబంట హరిబంటను | XV/78 (పె.అ) | 27 |

# ప్రార్థన

కం॥ శ్రీవరుని నమ్మి కొలువుడు
నీవారగు హరికి ప్రియులు నీకే ఆపై
కైవల్యము నిప్పించగ
ఆ విష్ణున్ "హరినె అడుగుడామాటనరో"

ఉ॥ శక్తిని నమ్మితిన్ తొలుత శౌరిని గానక పెచ్చుమీరితిన్
రక్తికి ప్రాకులాడితిని లబ్ధికి రూకకు లొంగిపోతిరో
యుక్తికి యుర్విలొంగుననియోగ్యత సంపదగా తలంచితిన్
ముక్తియొసంగు వేంకటపు మూర్తికృపన్ తనబాట పట్టితిన్.

ఆ.వె॥ వెతికి అర్థమెఱుగ విపులీకరించంగ
కొన్ని పదములంటు కొనుటగాక
చేతులెత్తి మొక్కి శ్రీవేంకటేశంటి
స్ఫురణకందుచుండె చోద్యముగను.

చం॥ సరసిజనాభపాదములు సారసభవ్వుడు కడ్గపావనై,
పరమశివుండుదూకమన పర్వులు వెట్టుచు దూకి కొప్పులో
బిరబిర జిక్కి వానిదయ వెల్వడి భూమిని జేరె గంగయై
నరులది జన్మయా శివ, జనార్దన, బ్రహ్మల నీట దద్వకన్.

కం॥ ఇతనికి సాటిని వెతకిన
ఇతడేయని తెలియునయ్య! ఇలకున్, సిరికిన్
ఇతనిని పతిగా కొలుతురు
ఇతడే భువనాల భర్త ఏలిక మాకున్.

సీ॥ హరికృప యెట్టిదో అరయువాడెవ్వండు?
వివరించగలిగిన వేత్తయెవడు?
కుంటిని నడిపించు, గుడ్డికి గనులిచ్చు
అవిటిచే వ్రాయించు నెవడెరుంగు?
కూలిదానినికూడ యేలిక సేయును
సిరులున్న చినదాని పరువుదీయు,
భక్తుడైగుడికట్టు వానిని చెఱబెట్టు
నమ్మని వానికి నయము గూర్చు





ఆ.వె॥ చెప్పలేము వాని చేతలు నిజమిదే
శరణు కోరు వానికరుణబ్రోచు
వేంకటేశ! వలదు వేరెవ్వరనువాని
గరుడగమను డెపుడు కాయుచుండు.

తే.గీ॥ నిలువదాయె యీ చిత్తంబు నిమిషమైన
వేద శాస్త్ర జ్ఞానములేదు మదముపోదు
శరణు అనలేను వైరాగ్యమరయబోను
నన్ను యేతీరుబ్రోతువో నళిననాభ!

మత్తకోకిల :
మంచిదో మరి చెడ్డదో "ఇది" మాకు వద్దనకాదురా
యెంచి యిచ్చిన జన్మపుచ్చుక "ఇంగితంబును" వీడకన్
అంచెలంచల దైవభక్తిని ఆ హరీ శరణాగతిన్
నించి జన్మము పూర్తిజేసిన నీకు "మోక్షము" దక్కురా!

శా॥ శ్రీనాథా! ననుగావవే శరణునే చేకొంటిరా నా మనం
బేనాడో నిను ఆశ్రయించి కొలిచెన్ యేనెంచెదన్ సర్వమున్
ఆ నా సప్తగిరీంద్రుడే, అతనికే అర్పింతు జీవంబులన్
నానాపాపములెంచబోకు మిక వోనా దైవమా బ్రోవుమా.

చం॥ మనమున నిల్పెదన్ హరిని మానక కీర్తన నొక్కదానికిన్
దినమున అన్నమయ్యకృతి దీటుగ జెప్పెద భావమంతయున్
కనులకు దర్పణంబరయగా నిలబెట్టినయట్లు మిత్రమా!
మన తిరువేంకటేశ్వరుని మన్నన పొందును శంకయేటికిన్?

మ॥ అదినా భాగ్యము అన్నమయ్య కృతులన్ అందించితిన్ ఇత్తరిన్
పదముల్ సంఖ్యకు రెండువేలు గడచెన్ బంగారు తావబ్బెనో
మదిలోనిల్చిన ఏడుకొండలదొరన్ మాదైవమున్ గొల్చెదన్
ఇదిగోనిద్దియు వానిమెప్పుగొని నా ఇష్టంబు నీడేర్చుగా.

# ముందుమాట

శ్రీవేంకటేశ్వరుని లీలలను వివరించగల సమర్ధత నాకులేకపోయినా, నా జీవితంలో నేను స్వానుభవంగా నేర్చిన సత్యాన్ని చాటిచెప్పగల ధైర్యం అర్హతా రెండూ నాకున్నాయి. 2002వ సంవత్సరం జూన్ 16న నేను జీవన్మృతుడనయ్యాను. పక్షవాత వ్యాధిపీడితుడనై కంటిచూపు చెడిపోయి డబల్ విజన్ వచ్చింది. కుడిచెయ్యి కుడికాలు, ఐదవవంతు శక్తితో మేము "పడిపోలేదు" సంతోషించు అన్నట్లు మిగిలాయి. నోరు మూతపడదు. సిగరెట్ తాగే అవకాశం లేదు కాని మాట ఉచ్ఛారణ స్పష్టంగానే మిగిలింది.

కుడిచేతితో అన్నంతినలేనివాడు, కలం పట్టుకొని ఒక్క అక్షరం వ్రాయలేనివాడు కుక్కతరిమినా పారిపోలేనివాడు బ్రతికి ఉపయోగమేముంది?

శ్రీనివాసుని నేను మనస్ఫూర్తిగా "చావు" కోరని క్షణం లేదు. ఆయన ప్రత్యేకత, ఆయనా నిలుపుకొన్నాడు. ఏమిటది? నీవు కావాలన్నది చేయడు. నీవు కాకూడదన్నది చేస్తాడు అదీ తనిష్టంవచ్చినట్లు చేస్తాడు. సరే! మరి నాగతేమిటి? ఎడమచేత్తోనే తినాలా? జీవితాంతం డబల్ విజన్‌తో చదువుకోలేక వ్రాయలేక బ్రతకాలా? దేనికోసం? నా కోరిక 'ఆయన' తీర్చడని ఆరునెలల్లో అర్ధమయింది. ఈకాలంలో నేను చేసిన మంచిపని ఒకటుంది. అది నాబోటి నిర్భాగ్యులకు వుపయోగపడుతుంది. అందుకే 'సోది' అంతా వ్రాస్తున్నాను.

నేను చేసిన మంచి పనేమిటంటే, నా దౌర్భాగ్యానికి యేడ్చానేగాని ఏనాడూ దేవుని నిందించలేదు. త్రికరణశుద్ధిగా ఆయన నా కర్మఫలం నాకిచ్చాడని నమ్మాను. అదే నేను చేసిన మంచిపని. ఆయన నా పశ్చాత్తాపాన్ని మన్నించాడు. ఇంగ్లీషు చదవలేను కాని తెలుగు చదవగలను ఒకప్పుడు తెలుగులో పద్యకవిత చెప్పగల సమర్ధత యెక్కడికీ పోలేదు. నా M.Tech. చదువు కురుక్షేత్రంలో కర్ణుని "అస్త్ర"విద్యలా నిరుపయోగం అయింది. కాబట్టి టీచింగ్‌కి పనికిరాను. సోల్డరింగ్ ఐరన్ పట్టుకోలేనివాడు ఇంకేం పనిచేయగలడు? అంతే విరక్తి కలిగి





నా గత జీవితంలోని వారందరినీ త్యజించాను. ఏడుకొండలవాడినే సూటిగా ప్రశ్నించాను. స్వామీ! నీవే గెలిచావు నేను ఓడిపోయాను. కాని నన్నే ఆశతో జీవించమన్నావో చెప్పు. నాగతేమిటి?

అది నేను చేసిన రెండవ మంచిపని. ఆయన నాకు స్ఫురణ కలిగించాడు. ఎలాగైతే ఎడమ చేత్తో స్పూన్‌తో తినటం నేర్చుకొన్నావో యెడమచేతో వ్రాయలేవా? ప్రయత్నించు. మళ్ళీ ఆయన ఆజ్ఞ శిరసావహించాను. రెండు నెలల కృషితో యెడమచేతితో వ్రాయగలిగాను. ఇక నేను వెనుదిరిగి జూడలేదు.

ఆ దేవదేవుడు ఈ జీవికి ధనం గురించిన చింత ఇవ్వలేదు. ఆదిశంకరుల శివానందలహరి వంటి కావ్యాలను తెలుగు పద్య తాత్పర్యాలలో చెప్పాను. తిరుప్పావైని తెలుగు పద్యతాత్పర్య కావ్యంగా చెప్పి శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నశ్రీమన్నారాయణ రామానుజ జీయరుస్వామి వారిని మెప్పించాను. అయ్యప్ప చరిత్ర కూడా చెప్పి అనేక "స్వాముల" మెప్పు పొందాను. సాయిబాబా జీవిత చరిత్ర ఏడు రోజుల పారాయణ కావ్యంగా ద్విపదలో చెప్పాను. గురుచరిత్ర చెప్పాను. చివరికి నా స్వంత "Website" www.geetadeeksha.com పేరుతో ఓపెన్ చేసి పద్యాలలో చెప్పిన భగవద్గీతనుంచి, శ్రీనారాయణ భట్టుతిరి సంస్కృతంలో చెప్పిన శ్రీమన్నారాయణీయం దశమ స్కందం వరకు తెలుగు పద్యతాత్పర్యాలలో అనువదించాను.

దీనికి శ్రీవేంకటేశ్వరుడు తృప్తిచెంది నా జీవిత పరమార్ధం నామిత్రులొకరి ద్వారా నాకు తెలియజేశాడు. అదే అన్నమాచార్యులవారి కీర్తనలకు ఉపోద్ఘాత సహితముగా తాత్పర్యాన్ని వివరించడం. నేటివరకు 2025 కీర్తనలు పూర్తిచేశాను. ఇందులో మొదటి 1010 సాక్షాత్తు టి.టి.డి. అన్నమాచార్య ప్రాజెక్ట్ వారే స్వీకరించి నా జీవితం చరితార్ధం చేశారు.

భావసామీప్యంగల పలువురు అన్నమయ్య ప్రియులను తృప్తిపరచగలిగాను. ఆ వివరములతో విసిగించి నేను చెప్పదలచిన నా మనోగతాన్ని భ్రష్టుపట్టించుకోను. సృష్టిలో జీవులు కర్మబద్ధులు. భగవంతుడు దీనరక్షకుడే

కాని, ఎవరి కర్మఫలాన్ని వారు అనుభవించక తప్పదు. ఎన్ని జన్మలు పొందినా తీరని కర్మఫలం అనుభవిస్తూనే వుంటాము. అందుకనే మంచికి చెడు, చెడ్డవారికీ మంచి జరుగుతున్నదేమో అనే భ్రమ కలిగి జీవుల్ని భ్రష్టులను చేస్తుంటుంది. ఆయన సాక్షి. ఎవరి మీద రాగద్వేషాలు లేనియోగేశ్వరుడు.

కాబట్టి మన లోపాలకు ఆయన్ని బాధ్యుడిని చేయకండి. అన్నమయ్య కృతులకు నాబోటి అనామకుడు వివరించగలడా? అది ఆయన ఇచ్చిన అనుగ్రహం. కానీ నా తపన, కృషి లేకుండా స్వామీ అంతా నీదే బాధ్యత అంటే ఆయన "పోరాపో" అంటాడు. కాని స్వామి నేను వ్రాస్తాను, నాలో చైతన్యమూర్తివై వ్రాయించు అంటేనే వ్రాయిస్తాడు. అది నేను స్వానుభవంగా నేర్చిన సత్యం. వాళ్ళ కాలిగోటికి తూగనినన్ను, అనేక గొప్ప వ్యక్తులతో అనుసంధానపరచి నాకింత గొప్ప సాఫల్యతనందించాడు ఆ తిరుమలయ్య.

ఇపుడు మీ చేతిలోవున్న ఈ "హరినే అడుగరో ఆమాట" లో అన్నమయ్య భక్తి వైరాగ్య శృంగారకీర్తనలను ఉపోద్ఘాత రహితంగా భావమును దర్పణంలో చూపినట్లు వివరించాలని ప్రయత్నించాను. ఇవన్నీ దాదాపుగా అనాఘ్రాత పుష్పాలు. పండితులు కించిత్ దోషమును ఈ దర్పణంలో పొడగనినా సహృదయంతో మన్నిస్తారని ఆశిస్తాను. నిష్ణాతులే అన్నమయ్య అసలు భావం కనిపెట్టలేక కళ్ళు తేలవేసే సందర్భాలను ఈ సాహిత్యంతో పరిచయమున్న వారెరుగుదురు. ఇక నేనెంత చెప్పండి.

అయినా మానవప్రయత్నం తప్పక చేయాలి ప్రయత్నించేవాడు గట్టెక్కటమో లేక పరాజయంతో ప్రాణాలు కోల్పోవటమో జరుగుతుంది. ప్రయత్నించనివాడు గట్టెక్కే ప్రసక్తేలేదు. నాకు రెండూ ఇష్టమే. అందుకనే నేను తాబేలు మెల్లిమెల్లిగా పొగరుబోతు కుందేలుని జయించినట్లు నాలోని "నిస్సత్తువ" అనే కుందేలుని ఓడించి శ్రీవేంకటేశ్వరుని కృపకు పాత్రుడనైనాను.

ఇది శ్రీహరి సంకల్పమా అన్నట్లు నేను యధాలాపంగా యెన్నుకొన్న కీర్తనలు కూడా ఆణిముత్యాలవంటివి దొరికాయి. ఇవన్నీ (దాదాపు నూటికి తొంబది





ఐదు) అనాఘ్రాతపుష్పాలు. ఔత్సాహిక సంగీత నిష్ణాతులు వీటికి చక్కటి రాగాలు "కట్టి" జనబాహుళ్యంలో ప్రచారానికి తెచ్చి అన్నమాచార్యులవారి దివ్యాశీస్సులు పొందెదరు గాక. నేనిచ్చిన వివరణ చదివిన ఔత్సాహిక విద్వాంసులు భావానికి తగిన రాగం యెన్నుకొంటారని నా ఆకాంక్ష.

ప్రపంచంలో యెవరైన ఈ ప్రయత్నం చేయవచ్చును. ఆస్ట్రేలియాలోవున్న ఒక తెలుగు సోదరి యేవొక్కకీర్తననైనా "భావదర్పణ" వివరణ నచ్చి చక్కటి రాగంలో పాడగలిగితే అది అన్నమయ్య సేవ, శ్రీవేంకటేశ్వరుని పూజ, నాకు తృప్తి. నా జీవితాశయం సిద్ధించినట్లే.

నా ఇతర రచనలు "ఉద్ధవగీత", కబీర్‌దాసు దోహాలు, ఆదిశంకరాచార్యుల "ఆత్మబోధ" (ఆంగ్లంలో) వంటివి మీకు నచ్చుతాయని నా నమ్మకం. GOOGLE NETWORK విజిట్ చేస్తే "geetadeeksha.com" లో నా ఇతర రచనలలు మీరు చదవవచ్చు. 2025 అన్నమయ్య కీర్తనలు విశ్లేషణతో సహా చదవవచ్చు. దాదాపు 1800 కీర్తనలు వినవచ్చునుకూడా.









సంఖ్య : 310 సంపుటము : XV పుట: 209 రాగం : నాట

**1 ఆచార్యుఁ డొక్కఁడే యదె నీకు నొప్పగించె**
**నేచి నన్ను రక్షించేది యిఁక నీ చేతిది** ॥పల్లవి॥

**వరుసఁ బుణ్యము లెల్లా స్వర్గమున కొప్పగించు**
**సరుసనే చదువులు సంశయముల కొప్పించు**
**సురలఁ బూజించుపూజ క్షుద్రవిద్యల కొప్పించు**
**కెరలి నీ కృప కొప్పగించ నెవ్వరు లేరు** ॥ఆచా॥

**ఘనసంకల్పములు భోగములకు నొప్పగించు**
**పొనిగి కర్మము లెల్లా పుట్టుగుల కొప్పగించు**
**ధనము లంపటముల తగులున కొప్పగించు**
**కినిసి నీ సేవ కొప్పగించ నెవ్వరు లేరు** ॥ఆచా॥

**సారె నేర్చిన నేర్పులు సంసారమున కొప్పించు**
**ఆరయఁ గోరికె లెల్లా నజ్ఞానమున కొప్పించు**
**ధారుణి శ్రీవేంకటేశ తగ నన్ను నేలితివి**
**కోరి నీ దాస్యాన కొప్పగించ నెవ్వరు లేరు** ॥ఆచా॥ **310**

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య చెప్పిన ఈ అధ్యాత్మ కీర్తనలో అదిగో నాకు నా ఆచార్యుడొక్కడే సర్వస్వము. ఆయన నన్ను నీకు ఒప్పగించాడయ్యా వేంకటరమణా! ఇక నన్ను ఏచి (అతిశయించి) రక్షించే భారం నీదే. ఇక అంతా నీ చేతిలోనే వున్నది. అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ అంటున్నారు. అయితే ఆస్వామి ఎవరినైనా రక్షించాలంటే వారికింకే ఆధారమూ వుండకూడదు. అందుకేం చేయాలో వినండి. ఓ జీవుడా! నీవేవేవో వరుసగా పుణ్యకార్యాలు చేశావు. ఎందుకు? స్వర్గం కోసం అవునా? మరి ఆ పుణ్యాన్ని ఆస్వర్గానికే ఒప్పగించేయరాదా? ఎన్నో గొప్ప చదువులు (వేదాలు) నేర్చావు. వాటిని నీ సందేహాలకి వొప్పగించు. ఎవరెవరో దేవతల్ని పూజించటం నేర్చావు. వాటిని భోగాలనిచ్చే క్షుద్రవిద్యలకే వొప్పగించు. కాని దేవా! నీ కృపకోసం వొప్పగించటానికి యెవ్వరూ లేరు. ఓ జీవుడా! గొప్ప గొప్ప సంకల్పాలు చేశావు. వాటిని భోగాలకు వొప్పగించు. ఏవేవో యజ్ఞయాగాల్లాంటి కర్మలు చేశావు. వాటిని నీవు పొందిన, పొందబోయే జన్మల కొప్పగించు. నీవార్జించిన ధనము దానివల్ల వచ్చిన లంపటాలూ నిన్ను "తగులుకొన్న" వారికి ఒప్పగించు. కానీ దేవా! నీ సేవకు వొప్పగించటానికికేమీలేదు. ఓ జీవుడా! నీ నేర్పరితనాన్ని ఈ సంసారానికే వొప్పగించేసేయి. నీకున్న అంతులేని కోరికల్ని నీ అజ్ఞానానికొప్పగించు. ఇదే మా ఆచార్యులు నాకు చెప్పింది. అన్నీ ఆయన చెప్పినట్లే చేశాను. ఓ శ్రీవేంకటేశ్వరా! అందుచేతనే నీవు నన్నుయేలినావు. ఇక నీ దాస్యానికి వొప్పగించటానికిఈ జీవుడు తప్ప ఇంకేమీ లేదు. నాకు ముక్తిని ప్రసాదించు తండ్రీ!

★ **కినిసి** – చేరువయై ★ **ఆరయ** – పరిశీలించగా





సంఖ్య : 129 సంపుటము : XV పుట: 86 రాగం : భూపాళం

**2 పోయిన బంధము లటు పోవుఁ గాక**
**చీ యని రోసి యెంగిలి చేకొనేదా** ॥పల్లవి॥

**తొల్లి చేసినకర్మాలు తొలఁగఁజేసె గురుఁడు**
**చెల్లఁబో యింకా నవి సేసేదా**
**వొల్లక విత్తులు తమ వుముకఁ బాసినమీఁద**
**మొల్లమిఁ గ్రమ్మఱ నవి మొలచీనా** ॥పోయిన॥

**వెడజాతిధర్మముల వెళ్లదీసేటిగురుఁడు**
**ముడిఁగి అందునే మఱి మునిఁగేదా**
**వొడిసి తొడమ వండి వూడినఫలములు**
**అదరి క్రమ్మర నందు నంటఁబోయీనా** ॥పోయిన॥

**శ్రీ వేంకటేశ్వరునిఁ జేరఁజూపె గురుఁడు**
**దావతి యితరులఁ దడవేదా**
**భావించి పరుసవేది పసిఁడియైన లోహము**
**వేవేలైన తొల్లిటి విధ మయ్యీనా** ॥పోయిన॥

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య ఈ అధ్యాత్మ కీర్తనలో చక్కటి వుదాహరణలతో మానవుల బంధుత్వములు, బంధములు శాశ్వతం కావని వివరిస్తున్నారు. విడిపోయిన బంధాలను పోనీ. ఛీయని రోసి వాటిని విడనాడాలి. క్రిందపడిన యెంగిలిని యెవరైనా చేకొంటారా? మా గురుడు నాతొల్లింటి కర్మలను పోనాడినాడు. చెల్లబో (అమ్మయ్యో) మళ్ళీ అవే చేయదగునా? ఎక్కడన్నా పొట్టువూడిపోయిన విత్తనం, మళ్ళీ మొలకెత్తుతుందా? మా గురువు పెడజాతివారు బోధించే ధర్మాలను వెళ్లదీసె (వెలవెలబోవునట్లు చేశారు). మరి ఇంకా వాటిలోనే ముడుచుకొని మునిగిపోయేదా? పండితొడిమ వూడిపోయిన ఫలము ఇంకో చోట అంటితే క్రమ్మర (మరల) మొలకెత్తుతుందా? అదేవిధంగా కాలంచెల్లిన ధర్మాలు యేవిధంగా వుద్ధరిస్తాయి మనని? శ్రీవేంకటేశ్వరుని యెలా చేరాలో మా గురువు దారి చూపారు. ఇంకా, నేను ఆరాటంతో ఇతర దేవతలను వేడుకోనా? పరుసవేదితో బంగారం అయిన తరువాత యే లోహమైనా మళ్ళీ తొల్లిటి లోహముగా మారుతుందా?

★ **ఉముకు** – పొట్టు ★ **దావతి** – ఆరాటంతో

సంఖ్య : 93   సంపుటము : XXVII   పుట: 63   రాగం : తోండి

**3 నాతో నేమి చెప్పేరు నాటకపు మీ సుద్దులు**
**నీతితో మిమ్ము మట్టున నిలపేనా నేఁను ॥పల్లవి॥**

**యెగసక్కెపు మాటలు మీరిద్దరు నాడుకోఁగా**
**తగవులు చెప్పేనా దండ నే వుండి**
**అగపడి పెట్టరాని ఆనలెల్లాఁ బెట్టుకోఁగా**
**మగటిమి మెరసి నే మానిపేనా మిమ్మును ॥నాతో॥**

**పైకొని మీరిద్దరును బాసలు చేసుకొనఁగా**
**సాకిరై నే నుండేనా సందుసుడిని**
**వాకులు దెరచి లోలో వావులు దెలుపుకోఁగా**
**ఆకడీకడనుండి మిమ్మోఁగాదనగలనా ॥నాతో॥**

**కలసి యాకె నీవుఁ గడు నివ్వెరగందఁగా**
**యెలమి నే గోర నొత్తి యెచ్చరించేనా**
**అలమి శ్రీ వేంకటేశ అట్టె నన్ను నేలితివి**
**బలిమిచేసి నేను పంతము లాడేనా ॥నాతో॥ 93**

**భావదర్పణము:**

సరసమైన ఈ కీర్తనలో అన్నమయ్య, దేవి చెలికత్తె. స్వామి, దేవి కీచులాడుకొని ఆమెనే మధ్యవర్తిగా వ్యవహరించి, సాకిరి (సాక్ష్యం) చెప్పమన్నారు. ఈ సందుసుడి (మధ్యలో తలదూర్చే) వ్యవహారం నచ్చని ఆమె (అన్నమయ్య) యేమంటున్నదో వినండి. నాతో కూడా మీరిద్దరూ యేమి నాటకాలు ఆడుతున్నారు!!నేను నీతులు చెబుతూ మీమధ్యన నిలబడాలా? చాలా బాగుంది. మీరిద్దరూ (స్వామి, దేవి) పరస్పరం పరాచికాలాడుకొంటుంటే, మధ్యలో నేనుండి మీ తగవులు తీర్చాలా? అగపడి (పైపైన) మీరిద్దరూ పెట్టుకోకూడని 'ఒట్లు' పెట్టుకొంటుంటే నేను పెద్దరికంతో మీ తగాదా మాన్పించాలా? చాలాబాగుంది మీ గోల. మీరిద్దరూ (స్వామి, దేవి) యేవేవో వాగ్దానాలు చేసికొంటే నేను సందుసుడిని (మధ్యలో తలదూర్చి) తగుదునమ్మా అని సాక్ష్యం చెప్పాలా? లోపల్లోపల మీరిద్దరూ, వావులు పరస్పరం తెలుపుకొంటూ (మీ చుట్టరికాల గురించి మాట్లాడుకొంటూ) పైకి నోటితో చెప్పుకొంటుంటే నేను పనీపాటలేని దానిలా అటువైపూ ఇటువైపూ, విని... ఔనో కాదో చెప్పాలా? చాలా బాగుంది. ఇంతకన్నా బుద్ధిలేని వ్యవహారం ఇంకొకటి వుంటుందా? మీరిద్దరూ కలిసిపోయి నివ్వెఱగు (తన్మయత్వం)లో, వుంటే నేను నాగోటితో వొత్తి మిమ్మల్ని హెచ్చరించాలా? నాకు యేమి పని వొప్పగించారయ్యా? దానికి ప్రతిఫలంగా వో శ్రీవేంకటేశ్వరా నన్నూ కూడినావు. ఇకపై నేను బలవంతం చేసి మీతో పంతమాడగలనా?

★ **సాకిరై** – సాక్షినై ★ **మానిపేనా** – ఆపించేదా



హరినే అడుగరో ఆమాట

సంఖ్య : 195 సంపుటము : XV పుట: 130   రాగం : దేవగాంధారి

**4 ఓపికగలవారికి వొడి నుండు నవి రెండు**
**పైపైఁ జేకొనేటివారి భాగ్యము కొలఁదులు ॥పల్లవి॥**

**సేసినంతపుణ్యము సృష్టిలోనివారి కెల్ల**
**ఆసల బహుఫలము హరిదాస్యము**
**త్రాసువంటిది కర్మము దైవముపై భక్తియైతే**
**బాస దప్పక పండినపంటవంటిది ॥ఓపిక॥**

**గడించినంతే ధనము కైకొనేటివారికెల్ల**
**అడరి విజ్ఞానధన మక్షయం**
**సుడివంటిది సంపద చుట్టఁ బెట్టుచునుండు**
**అడఁచి నిరాశ బ్రహ్మానందమువంటిది ॥ఓపిక॥**

**ధర నాడినంతే మాట తగు నక్షరజ్ఞులకు**
**హరినామోచ్చారణ మక్షయం**
**యిరవై శ్రీ వేంకటేశుఁ డిందుల కధిదేవత**
**నిరతి నితనికృప నిధానమువంటిది ॥ఓపిక॥**

**భావదర్పణము:**

మానవుడు ఇహము పరము అను రెండిటిలోను ఆనందంగా వుండాలని కోరుకుంటాడు. అయితే యెవరికెంత లబ్ధి కలుగుతుందనేది వారి వారి భాగ్యము కొలది వుంటుంది. పెదతిరుమలయ్య ఈ విషయాన్నే ఈ అధ్యాత్మ కీర్తనలో వివరిస్తున్నారు. అవి రెండూ వోపికగలవారి వొడిలో వుంటాయి. ఏదో వుబుసుపోకకు చేస్తే మాత్రం ఫలితం వారి వారి భాగ్యము కొలది వుంటుంది. సృష్టిలోని మానవులకు వారి పుణ్యములఫలముగా మాత్రమే హరి దాస్యము అబ్బుతుంది. వాళ్ళు చేసే కర్మ త్రాసులో తూచినట్లు "చేసికొన్నవారికి చేసికొన్నంత". దైవముపై భక్తి పండిన పంటవంటిది. దాని ఫలితం యేనాటికైనా మానవుని ఆదుకొంటుంది. ఇదే పరమునకు పెట్టుబడి. మరి ఇహలోకంలో మానవుడు సంపాదించే ధనము వాడి ఆర్జనబట్టి వుంటుంది. కాని అది క్షయమై తరిగిపోతుంది. కాని వాడి విజ్ఞానధనము మాత్రం అక్షయము. వాడి సంపద సుడిగుండంలాంటిది. దాంట్లోంచి చచ్చేదాకా బయటకు రాలేడు. వాడు బ్రహ్మానందం పొందాలంటే నిరాశను అణచక తప్పదు. భూమిమీద మానవుడెంత చదువుకొంటే అంత మాట్లాడగలగుతాడు. ఎంత హరినామోచ్చరణ చేస్తే అంత అక్షయమైన పుణ్యం కలుగుతుంది. ఇహపరాలరెంటికీ అధిదేవత శ్రీ వేంకటేశ్వరుడే. ఎక్కువ ఆసక్తితో అతని కృప సంపాదిస్తే అది నిధానము వంటిది.

★ **నిధానము** – దాచిన సంపద ★ **సుడి** – సుడిగుండము

సంఖ్య : 128 సంపుటము : XXVII పుట: 86 రాగం : పూర్వగౌళ

**5 రావయ్య మా ఇంటికి రచ్చలో నుండఁగనేల**
**కైవసమైతివి నాకుఁ గలఁగకుమిఁకను ॥పల్లవి॥**

**నవ్వుల కేమనినాను నమ్ముదు నీమాటలెల్లా**
**మవ్వపు నీ చేఁతలును మంచి వందును**
**యెవ్వరేమి చెప్పినా నీ కెదురు పూనుకవత్తు**
**ఇవ్వల నా మోము చూచి యేల లోఁగేవయ్యా ॥రావ॥**

**చెనకిన చెనకులు చెలరేఁగి ఇచ్చగించు**
**పెనఁగినా వేఁడుకొని ప్రియము రేఁతు**
**మనసు మరచినాను మర్మములు దలఁపించు**
**ననిచి సిగ్గుల మించ నాతోను వలెనా ॥రావ॥**

**చప్పనై కలసినాను చవులట్టె పుట్టింతు**
**తప్పులు గలిగినాను దాఁతు నన్నియు**
**ఇప్పుడు శ్రీవేంకటేశ ఇచ్చగించి కూడితివి**
**ముప్పిరిఁ దొంటిపనికి మొక్కఁగ నేమిటికి ॥రావ॥ 128**

**భావదర్పణము:**

అన్నమయ్య చెప్పిన సరస శృంగారకీర్తనలో స్వామిని నాయిక తన ఇంటికి రమ్మని ఆహ్వానిస్తున్నది.నేటి భాషలో చెప్పాలంటే...మా ఇంటికి రావయా! బయట నిలుచుని మాట్లాడటం దేనికి? నీవేనాడో నాకు కైవసమైతివికదా! నాకు ఇంకా కలతలెందుకయ్యా? దేవా! నీవు నవ్వులాటకు చెప్పిన మాటనైనా నేను నమ్ముతాను. కోమలమైన నీ పనులన్నీ మంచివేయని అంటాను. నీ గురించి నాకు యెవ్వరేమి చెప్పినా నేను నీ పక్షముననే మాట్లాడతాను. ఇంకా నా మోము చూచి నీవు యేల వెనక్కు తగ్గెదవు.నీవు నా మర్మములన్నీ తెలిసినవాడవు. దేవా! నీ ఇచ్చవచ్చినచోట్ల తాకినా చెలరేగి అంగీకారము తెలిపెదగాని కాదందునా?నీవు పెనగి కౌగలించినా నీకు ప్రియములనే రేపెదను, వేడుకొందును గాని తిరస్కరింతునా?నీవు నీ మనస్సున కూడా నన్ను మరచినచో మన అన్యోన్యరహస్యములను నీకు విన్నవింతును. ప్రీతిగల నాతో సిగ్గులు మించగా ప్రవర్తించ భావ్యమా?దేవా! మిద్దెపై నన్ను కలిసినచో నీకు అనేక చవులను పుట్టింతును.నా పొరబాట్లకు నీవు కోపించినా అన్నీనాలోనే దాచుకొంటాను.ఇంత వేడుకొంటే శ్రీవేంకటేశ్వరా! నన్ను ఇష్టపడికూడినావు. స్వామీ నీవు ఇదివరలో నన్ను యేడ్పించినందుకు ఇప్పుడు నాకు మొక్కుటెందులకు?

★ **ముప్పిరి** – అతిశయించిన ★ **మవ్వపు** – కోమలమైన





సంఖ్య : 306 సంపుటము : XV పుట: 206 రాగం : పాడి

**6 ఇవి నమ్మి గర్వించ నేమిటికి**
**వివేకించి కొలిచితే విష్ణుఁడే సతము ॥పల్లవి॥**

**కల రిందరుఁ జుట్టాలు కాయముతో నున్ననాళ్లు**
**వెలయ నంతటిమీఁద వింతవారే**
**నిలుచునువిద్యలెల్లా, నేరుపు గలన్నాళ్లు**
**తలఁపు మఱచితేను తనలోనే యడఁగు ॥ఇవి॥**

**యెక్కుడుగా నుతియింతు రీవి గలయన్నాళ్లు**
**చక్కఁగా నూరకుండితే చప్ప చప్పనే**
**గక్కనఁ బంపుసేతురు కలిమి గలన్నాళ్లు**
**కక్కసానఁ బేదయైతే కైకొన రెవ్వరును ॥ఇవి॥**

**పను లేమైనాఁ జెల్లు బలిమి గలన్నాళ్లు**
**తన లా వుడిగితేనతడఁబాట్లే**
**వెనుకొని కొల్చితే శ్రీవేంకటేశుఁడే రక్షించు**
**మినుకుల బోగములు మీసాలపై తేనెలు ॥ఇవి॥ 306**

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య ఈ వైరాగ్య కీర్తనలో యెంత చక్కటి సత్యాన్ని చెబుతున్నారో వినండి. ఇవి నమ్మి (చుట్టాలు, విద్య, బలిమి మొదలైన వాటిని నమ్ముకొని) గర్వించుటెందులకు?ఇవి అనిత్యాలు, నీవు "పోయాక" అవి నీవెంట వచ్చేవి కావు. వివేకమెరిగి విష్ణుని కొలిచితే ఆయన ఒక్కడే శాశ్వతము, పోయాక వాడే దిక్కు. నీకాయమున్నన్నాళ్ళే ఈ చుట్టాలు. ఆ తరువాత నీవెవరో వారెవరో. నీవు నేర్చుకొన్నన్నాళ్ళే విద్య నీవెంట వుంటుంది.నీ తలపు (మేధస్సు) తొలగితే అదీ లేదు(ఈ రచయిత ఎం.టెక్.లాగా). ఈవి (దానము) నీవు చేస్తున్నంత కాలం నీ ఆశ్రితులు నిన్ను కీర్తిస్తుంటారు.నీవు వూరకున్నమరునాటి నుంచే వారూ చప్పబడిపోతారు.కక్కసాన(సంకటపడి) పేదవాడవైతే వొక్కడుకూడా నిన్ను స్వీకరించడు. నీకు బలమున్నన్నాళ్ళు నీవేపని చేసినా చెల్లుతుంది. తన బలము క్షీణించాక తడబాటే (తత్తరపాటు) మిగులుతుంది. మరి వీటినన్నిటిని నమ్ముకోవటం యెంత తెలివితక్కువ పని? శ్రీవేంకటేశ్వరుని వెనకజేరి కొల్చితే ఆయనే రక్షిస్తాడు కదా! తళుక్కుమని మెరిసి భ్రమపెట్టే భోగములు మీసాలకంటుకొన్నతేనెలాంటిది. వాటి ఆనందం యెంతకాలముంటుంది?

★ **కైకొనడు** – స్వీకరించడు ★ **మినుకుల** – తళుక్కుమనే

సంఖ్య : 419 సంపుటము : XVII పుట: 242 రాగం :శంకరాభరణం

**7 నెలఁత భాగ్యము గాక నీకే మయ్య**
**నెలకొక్క వరుసయిన నీకే మయ్యా** ॥పల్లవి॥

**చెలియఁ గాఁకల ముంచి చిఱునవ్వు నవ్వేవు**
**నెలకొన్న విటుఁడవు నీకేమయ్యా**
**చలిమి దూతికలతో జాణతనా లాడేవు**
**నిలువుఁ గప్పుదొరవు నీకేమయ్యా** ॥నెలఁత॥

**ప్రేమము చెలియకిచ్చి పిలిచినఁ బలుకవు**
**నేమే కూళల మింతే నీకేమయ్యా**
**బూమెల మాటల నిట్టె పొద్దు గడపేవు, నీ**
**నేమపుఁ బంతము చెల్లె నీకేమయ్యా** ॥నెలఁత॥

**మచ్చికమా యలమేలుమంగఁ గౌఁగలించేవు**
**నిచ్చలు శ్రీవేంకటేశ నీకే మయ్యా**
**అచ్చలపుఁ దత్తరాననలసిపొలసి నిన్ను**
**నెచ్చెలుల మేమనా నీకేమయ్యా** ॥నెలఁత॥ **419**

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య వినిపిస్తున్న శృంగార కీర్తననాస్వాదించండి. ఆయన శ్రీవేంకటేశ్వరుని యెలా పొగుడుతున్నారో చూడండి. మహానుభావా! నీకేమయ్యా యెంతైన నీకు చెల్లుతుంది. కాని ఇది యీ సిరులనెలత భాగ్యముగాక మరేమిటి? ఈమెకు నీకు వరుస (చుట్టరికము) నెలకొనినది, నీకేమయ్యా నీవు శృంగారరాయడివి. ఈ చెలియను విరహతాపమునకు గురిచేసి నీవు చిరునవ్వులొలకబోయుచున్నావు. ఈమె యెదలో నెలకొనిన వలపుకాడవు నీకేమయ్యా? నీవద్దనున్న దూతికలతో (చెలికత్తెలతో) సరసములాడెదవు. నిలువుగప్పుదొరవు (నిలువెత్తు నల్లని యేలికవు) నీకేమయ్యా? ప్రేమంతా ఆ దేవిదేనంటావు. కాని ఆమె నిన్ను పిలిచినచో పలుకవు. పోనీలే మేమే దుర్మార్గులము సరేనా,నీకేమయ్యా?నీవు బూమెలమాటలతో (వంచించు ముచ్చట్లు) పొద్దుగడిపేస్తావు నీకేమయ్యా? వీగనిపంతపు చెలికాడవు, నీకేమయ్యా? ప్రభూ! నీవు ప్రతినిత్యము మచ్చికతో మా అలమేల్మంగను కౌగలించే శ్రీవేంకటేశ్వరుడవు, నీకేమయ్యా? ఉత్సాహంతో కూడిన అలసటతో సొలసి తత్తరపడు నిన్నుజూచి నెచ్చెలులమైన మేమన్నా అంటే నీకేమయ్యా? మేమూ నీ నెచ్చెలులమే కదా!

★ **కూళులము** – దుర్మార్గులము ★ **నిచ్చలు** – ప్రతినిత్యము





సంఖ్య : 129 సంపుటము : XXVII పుట: 87 రాగం : ముఖారి

**8 ఎదిటి పంతము లేల ఇంటిలోనికి రారాదా**
**కదియఁగ మెచ్చుకుంటే గడుసవనేను** ॥పల్లవి॥

**నిన్ను నేను చెనకఁగ నేమపుమాట లాడేవు**
**యెన్నికబాసలెవ్వతె కిచ్చినాఁడవో**
**చన్నుల నొత్తి చూడఁగ సరుసఁ గరఁగకుంటే**
**వన్నెల రాయివంటివాఁడవనే నపుడు** ॥ఎది॥

**ఆయములు బుట్టితేను ఆచారాలు చెప్పేవు**
**యేయెడ నెంత చదివి యెరిఁగితివో**
**సోయగపు మోవియ్యఁగా చొక్కి లోను గాకుండితే**
**చాయల మాకువంటిజడుఁడ వనేను** ॥ఎది॥

**మలసి కాఁగిలించితే మంచిపొద్దు వెదకేవు**
**బలు శ్రీవేంకటేశుఁడ పంతమెట్టిదో**
**వెలయ నేఁ గూడితి వేసా లిఁకఁ జెప్పుకొంటే**
**తొలఁగుచుమొరసేటి తుమ్మిద వనేను** ॥ఎది॥ **129**

**భావదర్పణము:**

అన్నమయ్య చెప్పిన ఈ సరసకీర్తనలో మెలిక పల్లవిలోనే వున్నది.ఇందులో "గడుసవనేను" అంటే యేమిటో తెలియకపోతే అంతా అయోమయమే. దీన్ని (గడుసువు + అనేను గడుసువాడివి అంటాను) అని విడదీస్తే అప్పుడు ముందుకు వెళ్ళటం సాధ్యమవుతుంది. స్వామీ! నాకు పంతము వున్నది, కాదనను. కాని నీకు "యెదుటి పంతములు" (ప్రతిగా పట్టుదల) యెందుకయ్యా? మా ఇంటిలోనికి రారాదా? అంటున్నది అన్నమయ్య భావనా సుందరి. పోనీ, నన్ను కూడేటంతగా ఇష్టము లేకపోతే నువ్వు గడుసువాడివి, అనేను(అంటాను). స్వామీ! నీవు మాత్రం పంతగాడవు కాదా? నేను నిన్నుప్రేమతో "తాకితే" యేవేవో నియమాలు పలుకుతున్నావు. మరి ఇవ్వాళ వస్తానని యెవ్వతెకు మాటనిచ్చావో! నిన్ను నా కుచద్వయముతో వొత్తినా "రాయి" వలె నుండిపోతే, సరసంగా కరుగకుంటే, నేనప్పుడు నీవు "రాయి" వనక తప్పదు. స్వామీ! నీ కళాస్థానములను నేను చిలిపిగా తాకితే "ఆచారము" కాదంటావు. ఇవన్నీయెక్కడ చదివావో యేమో!! నా మధురాధరము నందించినా పరవశించి నా "దారికి" రాకపోతే... మా ఇంటివెనకనున్న మాకు (చెట్టు) వంటి జడుడివి అనేను. స్వామీ! నేను అనురాగముతో నిన్ను కౌగలించితే అది మంచి "సుముహూర్తమా" అని ఆలోచిస్తావు. బలవంతుడవైన వో శ్రీవేంకటేశ్వరా! నీ పంతము యెంత గట్టిదయ్యా!! నేనే వెనుదీయక నిన్ను కూడితిని ఇప్పుడు కూడా వేషాలు వేస్తూ తొలగిపోతే నేను నిను పూలవంటి మాపైన వాలే ధ్వనించే నల్లతుమ్మెదవనక తప్పదు.

★ **మొరసేటి** – ధ్వనించే ★ **చొక్కిలోనుగాకుండితే** – పరవశించి లొంగకుంటే

సంఖ్య : 194 సంపుటము : XV పుట: 129 రాగం : శ్రీరాగం

**9 ఏమిటివాఁడ నేను యిందులోను దైవమా**
**కామించి నీ మాయ లింతే కానవచ్చీ నాకు ॥పల్లవి॥**

**సాలీఁడనే పురువు జటరముపొంగువలె**
**చాలుకొని వచ్చీని సంసారబంధము**
**కాలము కొలఁది వచ్చి గ్రహచక్రమువలె**
**పాలుపడి జన్మములు బడీఁ దిరిగి ॥ఏమిటి॥**

**పొరి నడవిమృగము పుట్టుతానే చన్నుదాగే**
**స్మరణవలెనే నా విషయభోగాలు**
**పరగ నీరు వందడి (?) పారే నీరువలె**
**సిరుల వెంటఁ బారీ నా చిత్తవికారాలు ॥ఏమిటి॥**

**మొదల నీచేఁత లివి మోచు టెంతే కాక**
**పదరి తలఁచరాదు పలుకరాదు**
**పొదిగి శ్రీ వేంకటేశ పూఁచి నీకే శరణని**
**యెదుట నున్నాఁడ నింతే యింకా నీచిత్తము ॥ఏమిటి॥ 194**

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య ఈ అధ్యాత్మ కీర్తనలో "దేవా? నేను చెప్పబోయే ఈ క్రింది వారిలో నేనెవ్వడను కాకపోతే నాకు మాత్రం ఇవన్నీ నీ మాయవలనే కానవచ్చుచున్నది", అంటున్నారు. స్వామీ! నాకు ఈ సంసార బంధనాలు యెందుకయ్యా? అవి సాలీడు కడుపులోనుంచి వెలువడిన పొంగు, దారము వలె మారి దానినే బంధించి చంపినట్లు బాధిస్తున్నాయి. కాలము కొద్దీ వచ్చే గ్రహచారమనే చక్రబంధనాన్ని నాకెందుకు తగిలించావు? దానివల్ల అనేక కర్మలనాచరించి, తత్ఫలితంగా జన్మలను పొందుతూనే వున్నాను. ప్రభూ! అడవిలో మృగానికి పుట్టిన కూన యెవరు నేర్పితే తన తల్లి చన్నులు చీకి కడుపు నింపుకొంటున్నది? గత జన్మ స్మరణ వలననే కదా! నేను విషయవాంఛలలో ఆ విధంగానే తగులుకొన్నాను. భూమిపై పడి ఇంకిన నీరు, అదివరకే భూమిలో వున్న నీటి జలవైపు పయనించినట్లు, నా మనోవికారములన్నీ సిరులవెంటనే పోవుచున్నవి. దేవదేవా! మొదటి నుంచీ ఇవన్నీ నీచేతలు (సంకల్పములు). వీటిని తలదాల్చక తప్పదు. తొందరపడి వాటిగురించి తలుచుకోకూడదు, మాట్లాడకూడదు. ఓ శ్రీవేంకటేశ్వరా! పూనుకొని నీకే శరణుజొచ్చి నీ యెదుటనే వున్నవాడను. ఇక నీ చిత్తము, నా భాగ్యము.

★ **పదరి** – తొందరపడి ★ **పూఁచి** – పూనుకొని



హరినే అడుగరో ఆమాట

సంఖ్య : 99 సంపుటము : XXVII పుట: 67 రాగం : దేసాళం

**10 మాపుదాఁకా మాతోడి(డ?) మాటలేఁటికి**
**తీపులఁబెట్టి యాపె లెమలించీ నిన్నును ॥పల్లవి॥**

**మనసు వచ్చిన మాట మరి విన నింపౌను**
**చనవు గలుగు మాట చవివుట్టును**
**వినయము తోటి మాట వేడుకలు కదు రేఁచు**
**వినవయ్య నీకు నేఁడు విన్నవించీ నాకె ॥మాపు॥**

**వొడఁబాటైన మాట వుల్లము గరఁగఁజేయు**
**వుడివోనిమేలుమాట వొద్దికైవుండు**
**అడియాలమైనమాట ఆసలెల్లాఁ బొడమించు**
**విడువని తమకాన విన్నవించీనాకె ॥మాపు॥**

**తారుకాణలైనమాట తలఁపించు మర్మములు**
**నేరుపుతోడిమాట నించు వలపు**
**యీరీతి శ్రీవేంకటేశ యేలితివి నన్నునేఁడు**
**చేరి చేరి కాఁగిలించి చెప్పి చూపీ నాకె ॥మాపు॥ 99**

**భావదర్పణము:**

అన్నమయ్య ఈ కీర్తనలో మనం ఆడిన మాటలు, అవతలివారిపై యెట్టి ప్రభావాన్ని చూపిస్తాయో వివరిస్తున్నారు. స్వామి చెలికత్తెలలో ఒకతెవలె ఈ కీర్తన స్వామికి వినిపిస్తున్నారు. స్వామీ! చీకటిపడేదాక మాతో ముచ్చట్లెందుకయ్యా? ఆమె (దేవి) విన్నదంటే, తీపులబెట్టి (మధురమై) తెమలించీ నిన్ను (నిన్ను చలింపజేస్తుంది). స్వామీ! మనస్ఫూర్తిగా చెప్పినమాట వినుటకు ఇంపుగా వుంటుంది. చనువుతో చెప్పినమాట చెవులకు మధురంగా వుంటుంది. వినయంగా చెప్పినమాట కుతూహలం కలిగిస్తుంది. మరి నేడు ఆమె నీకు విన్నపము చేస్తుంటే వినుట నీ ధర్మముగాదా? స్వామీ! పరులను అంగీకరింపజేసే మాట మనస్సును కరగించివేస్తుంది. మార్పు చెందని స్థిరమైన మాట వినయంగా వుంటుంది. అడియాలమైన (సంకేతమును తెలుపు) మాట ఆశలను పురికొల్పుతుంది. మరి ఆమె నీకెంత పారవశ్యంతో విన్నవిస్తోందో గమనించావా? ప్రభూ! సోదాహరణంగా వివరించినమాట దానిలోని గూఢార్థమును కూడా తెలియజేస్తుంది. స్త్రీ పురుషులు నేర్పుతో చెప్పే మాటలు ప్రేమ సందేశములవలె పనిచేస్తాయి. నీకు ఇంత వివరించినందుకు ఓ శ్రీవేంకటేశ్వరా! నన్నూ అనుగ్రహించి కూడితివి. ఆ దేవి నీకు చేరువయై కౌగలించి పై సమాచారమంతా చెప్పిచూపినది.

★ **ఉడివోని** – మార్పుచెందని ★ **తారుకాణించు** – సోదాహరణంగా

సంఖ్య : 370 సంపుటము : XVII పుట: 0000 రాగం : దేసాళం

**11 నీ చేతిలో వార మిదే నిలుపఁగ నిలిచితి మింతే**
**చూచేటిచూపులవాండ్లు సో కించకు వయ్యా ॥పల్లవి॥**

**పిడికెఁడు నడుమును నడఁగుచు బెరసేటివారము నే మిదె**
**కొడిదెఁడు గన్నులవారము కోపం బేదదయా**
**బెడిదపు నీ సుద్దులకే పెంచితి మిదె మా వీనులు**
**బడలిక దోఁచి మమునిఁక బడలించకు వయ్యా ॥నీచేతి॥**

**జుట్టెఁడు పాదంబులనే సొంపగు మా నడవ ల్లివె**
**పట్టెఁడు గుచములవారము పంతం బేదదయా**
**నెట్టన శిరసుఁన బెంచితిని మోహము నా తురుమున**
**నట్టనడుమ నూరక నను నవ్వించకు వయ్యా ॥నీచేతి॥**

**సందిటిలోపలనే నీ సరసపు కౌఁగిటివారము**
**జందెపుఁ బయ్యెద దొలఁగెను చల మిఁక నేడదయా**
**యిందునే శ్రీవేంకటేశ్వర యిటు ననుఁ గూడితి విదివో**
**కెందమ్మిచేతుల సారెకు గిలిగించకు వయ్యా ॥నీచేతి॥ 370**

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య చెప్పిన ఈ శృంగార కీర్తనలో శ్రీవారి వలపుకత్తెలలో వొకతెగా యేమని ఆర్తిగా స్వామికి విన్నివించుకుంటున్నారో ఆలకించండి. ప్రభూ! మేము నీ చేతిలోనివారము. మమ్మల్ని ఈ రీతిగా నీవే నిలిపినావు. అందుచేతనే మేము నిలిచితిమి, ఇంతయే. వాడియైన నీ చూపులతూపులను మాకు సోకించకయ్యా (తగిలించకు స్వామీ!) మేమెట్టివారమో నీకు తెలియదా స్వామీ! పిడికెడు మాత్రపు నడుముతో నీకు అణిగి నీకు చేరికయైనవారము. కొడిదెడు (చేరడేసి) కన్నులు వున్నవారము. మాకు నీపై కోపం యెలావస్తుందయ్యా? అసలు మా చెవ్వులున్నదే నీ బెడిదపు సుద్దులు (గొప్పగాధలను) వినుటకు. అలసిపోయిన మమ్ము ఇంకా బడలించవద్దయ్యా! జానెడంతపాదములతో మా నడకలు కడుసొంపైనవి. పట్టెడంత కుచములున్న మాతో నీకు పంతము కనుపిస్తున్నదా? అదెక్కడిది? నా శిరసున పెంచిన కేశపాశము నీమోహమును రేపుచున్నదా? మధ్యమధ్య నన్ను వూరకనే నవ్వించకు స్వామీ! నీచేతిదండలతో మమ్ము కౌగలించిన నీకు చేరువయయ్యెడివారము. జందెమువలె వేసికొనిన మా పయ్యెద స్థానభ్రంశమునందినది. ఇటువంటి స్థితిలో శ్రీవేంకటేశ్వరా! నన్ను కూడితివి. ఎఱ్ఱతామరల వంటి నీ చేతులతో నాకు చక్కిలిగింతలు పెట్టకయ్యా!

★ **జుట్టెడు** – జానెడు ★ **కెందమ్మి** – ఎఱ్ఱ పద్మము





సంఖ్య : 193 సంపుటము : XV పుట: 139 రాగం : మలహరి

**12 అనాథులఁ గాచుట అలవాటే తొల్లే నీకు**
**వినోదములు గావు విభీషణవరదా ॥పల్లవి॥**

**మలసి నా చిత్తమనే మదమునేనుగ యిదె**
**జలజావాసము సంసారములోన**
**అలయరాజద్వారమను మొసలిచే పడె**
**కలిగి కావఁగదె కరిరాజవరద ॥అనా॥**

**తుద పంచప్రాణములతోడఁ బుట్టువు లెగురు**
**కదిసి దేహమనేటికాంతఁ బెండ్లియాడి**
**అదె దుస్సంగముఅనే అడవులఁ దిరిగాడి**
**పదరెరు కావవే పాండవవరద ॥అనా॥**

**పరికించ జీవుఁడనే పాషాణ మొకటి**
**సరుగఁ గర్మమనే శాపము నొంది**
**నిరతి శ్రీ వేంకటేశ నీపాదధూళి మోపి**
**అరుదుగా నన్నుఁ గావు మహల్యవరదా ॥అనా॥ 193**

**భావదర్పణము:**

చక్కటి ఉపమానములను చెప్పటంలో పెదతిరుమలయ్య తన తండ్రి అంత దిట్ట అని ఈ కీర్తన వింటేనే అర్ధమవుతుంది. ప్రభూ! అనాధలను రక్షించుట నీకు పాత అలవాటే. నీ భక్తుల కష్టాలు నీకు వినోదములు కావయ్యా విభీషణ వరదా! నా మనస్సు అనే ఒక మదగజము సంసారమనే సరోవరంలో జలకాలాడుదామని దిగింది. దానిని రాజద్వారము (దొరల కొలువు) అనే మొసలి పట్టుకొని కదలనీయక బాధిస్తుండటంతో దుఃఖిస్తున్నది. ఓ గజేంద్రవరదా! దానిని రక్షించరాదా తండ్రీ! నా దేహమనే కాంతామణికి కూడా పంచప్రాణములనే ఐదుగురు భర్తలున్నారు. పాపం ఆ కాంతామణి దుస్సంగము (చెడుస్నేహము) అడవిలో తిరుగాడి తొందరపడి ప్రాణాలమీదకు తెచ్చుకున్నది. ఓ పాండవవరదా! ఈ పంచప్రాణాలను, దేహాన్ని కూడా రక్షించు ప్రభూ! దేవదేవా! నా జీవుడు, ఒక బండరాయివలె మారినాడు. కాని వాడు స్వతహాగా మంచివాడే. కర్మము అనే శాపము తగిలి వాడు రాయి అయ్యాడు. ఎంతో ఆపేక్షగల శ్రీవేంకటేశ్వరా! నీపాదధూళికాస్త దీనికి తగిలించి నన్ను (ఈజీవుణ్ణి) కాపాడవయ్యా! అహల్యవరదా!

★ **పదరెరు** – తొందరపడ్డారు ★ **జలజావాసము** – సరస్సు

సంఖ్య : 242 సంపుటము : XXVII పుట: 163 రాగం : వరాళి

**13** ఉన్నవారిఁ దడవేనా వూరకె నేను
పన్నియిట్టె తలపోసి భావించుకోవయ్యా ॥పల్లవి॥

నీ యింతిపైఁ గోపించుట నీమీఁది వల పది
ఆయెడ వారిఁ దిట్టుట అది నీనుతి
చేయెత్తి సేసినచేఁత చెక్కులు నీకు నొక్కుట
పాయపు విబుఁడ ఇట్టె భావించుకోవయ్యా ॥ఉన్న॥

వెంగెము నీసతి నాడుట వేడుక నీమీఁదిది
కంగి యాపె కలుగుట కైకొంట నిన్ను
కొంగువట్టి తీసుటెల్లా కూరుములే కొసరుట
పంగెన గా దిపు డిట్టె భావించుకోవయ్యా ॥ఉన్న॥

సారె నీకాంత దూరుట సమ్మతి నిన్నుఁ జేసుట
వారిఁ దప్పకచుచుట వాడికె నీది
యీరీతి శ్రీవేంకటేశ ఇటు నన్నుఁ గూడితివి
భారము వేసుటగాదు భావించుకోవయ్యా ॥ఉన్న॥ **242**

**భావదర్పణము:**

"ఆడువారి మాటలకు అర్థాలే వేరులే" – అన్నాడొక కవి. ఆయనకి ఐదువందల యేళ్ళక్రితమే అన్నమయ్య ఇటువంటి కీర్తనలలో ఆమాట చెప్పారు. అన్నమయ్య స్వామివారి వలపుకత్తెయైనా, శ్రీదేవినే సమర్థిస్తున్నారు. స్వామీ! నేను వూరకనే యిట్లా ఉన్నవారిని (పరులను) తడవేనా (రక్షిస్తానా)? నేనిలా యెందుకు చేస్తున్నానో కొంచెము ఆలోచించవయ్యా! దేవా! నీ ఇంతిపై గోపించుట (పైకి ఆగ్రహము చూపుట) వుత్తదే. అది నీపై వలపు ప్రకటించుట. అయిన వారిని తిట్టుట నిన్ను నుతించుటయే. చేయెత్తి ఇంకేమీ చెప్పవద్దనినట్లు సూచించుట నీ చెక్కులు నొక్కి పోనీలే అనుటవంటిది. నీవు ఆమెను విడచివుండలేని "భర్తవు" కదా! ఆ మాత్రం భావించలేవా. స్వామీ! నీసతి నీతో వ్యంగ్యంగా మాట్లాడిందంటే నీమీద ఆమెకు వేడుక (కుతూహలము) కలిగిందన్నమాట. చలించిపోయి నీపై అలిగినదంటే నిన్ను స్వీకరించిందన్నమాట.తన కొంగును విదలించిందంటే నీపై కూరిమి ఆపేక్షగా మారిందన్నమాట. పంగెనకాదిపుడు (నీవు ఇప్పుడు చూపవలసింది యెత్తిపొడవడం కాదు) మరేమిటో ఆలోచించుకోవయ్యా! ప్రభూ! నీదేవి ప్రతిసారి తిడుతున్నదని నొచ్చుకోకయ్యా! అది నీకు తన సమ్మతి దెలుపుటయే. వారిన్ (అడ్డగించి) నిన్ను తదేకంగా చూసిందంటే నీకు వాడుక అయినదన్నమాట. ఈ విధంగా వచ్చి నన్ను కూడినావు కాదా! ఓ శ్రీవేంకటేశా! నేనూ ఆడుదానినే. ఇది నీపై బాధ్యత వేయుటగాదు! మరేమిటో భావించుకోవయ్యా!

★ **కంగి** – చలించిపోయి ★ **తప్పక చూచుట** – తదేకదృష్టి





సంఖ్య : 302 సంపుటము : XV పుట: 203 రాగం : మలహరి

**14** ఎక్కడిమాటలు యేఁటి విచారము
చిక్కక హరినే సేవించవలదా ॥పల్లవి॥

బొందితోఁ జేసినపుణ్యము లన్నియు
గొందిఁ జచ్చి మఱి కుడిచేదటా
కంది కుంది తా గడియించిన ధన-
మంది సుతులపా లయ్యేదటా ॥ఎక్కడి॥

బిరుదుశాస్త్రమునఁ బెండ్లియాడినసతి
మరలిపుట్టువున మఱి వేరట
పెరిమ బహుగతులఁ బెంచుకొన్న తను-
వరయఁగఁ దనవెంట నరుగదట ॥ఎక్కడి॥

చెలఁగి యిచ్చి యార్జించిన కీరితి
పిలిచే యాజన్మపుపేరిది యట
బలిమి శ్రీవేంకటపతి యంత కాత్మ
గలఁ డని కొలిచినఁ గలుగును ఫలము ॥ఎక్కడి॥ **302**

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య ఈ అధ్యాత్మ కీర్తనలో "శాస్త్రాలు యెన్నెన్నో మాటలను చెబుతున్నాయి, యేవేవో ఆలోచనలను కలిగిస్తున్నాయి. కాని అవి నిజమో కాదో చూసినదెవరు? ఎక్కడిమాటలు, యేమి ఆలోచనలు, వాటిలో చిక్కుగొనక శ్రీహరిని సేవించవలదా"? అని అంటున్నారు. మానవులు శరీరంతో చేసిన పుణ్యమంతా, చచ్చిన తరువాత కుడిచేదే (అనుభవించేదే). జీవితాంతమూ శ్రమించి, బెంగపడి సంపాదించిన ధనమంతా చివరకు కొడుకుల పాలవుతుందట. మరి యెందుకయ్యా, ఆరెండిటిపై వ్యామోహం? గొప్పగా శాస్త్రోక్తంగా పెండ్లాడిన భార్య మరల జన్మిస్తే యేమవుతుంది? అందుకే చచ్చాక యెవరికెవరు? ఈ శరీరాన్ని యెంతో ప్రేమతో యెన్నో విధములుగా గొప్పగా పోషించావు కదా! ఇది మేము మరణించాక 'అక్కడికి' మావెంట రానేరాదట. మరి యెందుకయ్యా, యీ రెండిటిపై వ్యామోహం? సరే! అవి అశాశ్వతాలు అని కీర్తి ప్రతిష్ఠల కోసం వెంపర్లాడాము కదా! వాటికోసం వ్యయప్రయాసలను పొందాము కదా! అవికూడా జీవులు దివంగతులయ్యాక వున్నాయే, యనుకో... అవి మేము ఇంకో జన్మయెత్తాక యేమిలాభము? అంత (ఈపైచెప్పిన సత్యం తెలిశాక) ఆత్మలొక్కటే, శ్రీవేంకటపతి దానిలో శాశ్వతుడైవున్నందున ఆ స్వామిని కొలిస్తే సత్ఫలము కలుగుతుంది.

★ **పెరిమ** – ప్రియముతో ★ **కందికుంది** – శ్రమ, బెంగపడి

సంఖ్య : 389 సంపుటము : XVII పుట: 225 రాగం : సాళంగం

**15 అందుకే పో నిన్నుఁ జూచి అలసేము నే మైతే**  
**విందుల నీ మతిలోని వేడు కెట్టిదో కాని ॥పల్లవి॥**

**తనువు నిండినసిరి తరుణి నీ కుచములు**  
**మొనసి నీకు పెద్ద మోపాయెఁ గాని**  
**ఘనమైన నీ తురుము కప్పు నీలముల కుప్ప**  
**వెనక దిక్కునకే వేఁగాటియెఁ గాని ॥అందుకే॥**

**పాయము పండినపంట పదఁతి నీ తేనెమోవి**  
**ఆయము చిలుక వోట్లు ఆయెఁ గాని**  
**సోయగపు నీ నడుము చుక్కలు మోచిన మిన్ను**  
**బాయటఁ జూచిన పట్టఁ బస లేదు గాని ॥అందుకే॥**

**కాముని యమ్ములు నీ కనుసోగ లివి రెండు**  
**కామించి మదరాగము కక్కెఁ గాని**  
**యీమేర శ్రీవేంకటేశుఁడ నన్నుఁ గూడితి**  
**ఆమనిరతుల నీ యాస వోదు గాని ॥అందుకే॥ 389**

**భావదర్పణము:**

అలమేలుమంగపై మధురకీర్తన ఆలపిస్తున్నారు, పెదతిరుమలయ్య, దేవి అంగాంగ వర్ణన తిరుమలేశుని మానసికోల్లాసానికి కాక మానవుల అపరిపక్వమానసి కానందానికి కాదని నామనవి. ఆది శంకరాచార్యులు ఈ వొరవడికి జనాదరణతెచ్చారు. ఈ పల్లవిలో దేవి చెలులు "అందుకేనమ్మా! నిన్ను జూచి అలసేము (జాలిపడేము) నీ మనస్సులోని వేడుకలెట్టివో చెప్పలేముకానీ, ఇది చెప్పగలము. ఓ తరుణీ! నిండైన నీ కుచములే నీ తనువున నిండిన సిరులు. అవినీకు పెద్దమోపాయె (భారమైనవి). ఘనమైన నీకేశపాశమే ఇంద్రనీలమణుల కుప్ప. ఆ మణుల కాంతి నీవెనక దిక్కునకు ఉషోదయమువలె భాసించినది. ఓ పడతీ! నీపాయము (యౌవనము) పండిన పంటవలెనున్నది.తేనెలవూట నీ అధరము. నీ ఆయములు చిలుకగాట్ల సమ్మిళితములు. సోయగమొప్పు నీ నడుము చుక్కలను మోయుచున్న మిన్ను (ఆకాశము). ఉందని అనిపించినా లేనట్లే. కాని దానిని పట్టజూచిన స్వామికి దాని పస (చాతుర్యము) తేటతెల్లమే. నీ సోగకనులు మన్మథుని తూపులు. అవి మదరాగమును కక్కునట్లుండును. ఈమేర ఆ దేవివున్నా, వో శ్రీవేంకటేశ్వరా! నీవు నీవలపుకత్తె అయిన నన్ను గూడితివి. శారదరాత్రులను రతుల రాత్రులను చేయదలంచిన నీ ఆశ పోనే పోదయ్యా!

★ **పాయము** – యౌవనము ★ **నీలములకుప్ప** – ఇంద్రనీలమణులప్రోవు





సంఖ్య : 128 సంపుటము : XV పుట: 85 రాగం : దేశాక్షి

**16 కాఁపులము నేము నీకు కర్తవు నీవు మాకు**  
**దాపుదండై బదికించి దయఁ జూడవయ్యా ॥పల్లవి॥**

**గుట్టున అయిదు ప్రాణాలకు డాగు వెట్టేము**  
**పట్టి దేహముల విడుఁబట్టు లివిగో**  
**అట్టె కర్మములనేటి అరిగోరులు (?) వెట్టేము**  
**నట్టుకొట్టి జీవులకు నరకము లేలయ్యా ॥కాఁపు॥**

**మించిన పితాళ్లకు మేరలేలఁబెట్టేము**  
**పొంచి సంసారములలోఁ గాఁపుర మున్నాము**  
**పంచేంద్రియపుపొలాలపైరు లెల్లాఁ జేసితిమి**  
**అంచె దేహులకెల్ల ఆజ్ఞలేడ వయ్యా ॥కాఁపు॥**

**కూరిమి విషయముల కొట్నములు దంచేము**  
**చేరి నీచైతన్యమున సేవసేసేము**  
**యీరీతి శ్రీ వేంకటేశ యిటు నీకే దాసులము**  
**అరయఁ గాచితివి నీయాధీనులమయ్యా ॥కాఁపు॥ 128**

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య ఈ అధ్యాత్మ కీర్తనలో సర్వేశ్వరునితో యేమి చెబుతున్నారో ఆలకించండి. ప్రభూ! మేము కాపులము. నీ సృష్టికి కాపలాదారులము. మరినీవో, కర్తవు. మా దాపుదండయై (తోడు నీడయై) మమ్ము బ్రతికించి మమ్మల్ని కరుణించు తండ్రీ! మేము నీ బిడ్డలము. లోపలయెక్కడోవున్న పంచప్రాణాలు వున్నట్లు గుర్తుగా ఈ దేహమును అవి పట్టి విడిస్తె చైతన్యం వుంటుంది, పోతుంది. అది వుంటేనే కర్మముల ఫలములో భాగంపెట్టి వెనుదీయక జీవులు ప్రవర్తిస్తున్నారు. వీరంతా నిమిత్తమాత్రులే కదా! మరి వీరికి నరకప్రాప్తి యెందుకయ్యా? అధికులని మా పితృదేవతలకు శ్రాద్ధపిండాలను యెందుకు పెడుతున్నాము. మేమువారి దగ్గరలేము కదా! మేమున్న ప్రపంచం వేరు, వారి ప్రపంచం వేరు. బ్రతికి వున్నంతకాలం పంచేంద్రియములనే మోతుబరుల పొలాలు సాగుచేస్తూ స్వాతంత్ర్యం లేక చరించే దేహులము. ఈ ఆజ్ఞలనెవరిస్తున్నారు? మేము వాటిని యెదిరించగలమా? ఓ తిరుమలేశా! ఇక మేము విషయములను వద్దుదంచినట్లు దంచెదము. దాని వలన ఫలితముగా మేము గొప్పగా నీవిచ్చిన చైతన్యముతో నీ సేవచేసెదము. ఈ రీతిగా వో శ్రీవేంకటేశ్వరా! నీకే దాసులమైన మమ్ముగాచితివి. మేము నీ అధీనులము తండ్రీ!

★ **నట్టుగొట్టి** – వెనుదీయని ★ **అంచె** – స్వాతంత్ర్యములేని

సంఖ్య : 183 సంపుటము : XXVII పుట: 123 రాగం : బౌళి

**17** అందుకందుకును సరి ఆతఁడే జాణ
మందెమేళమున నిన్ను మన్నించెఁ గదవే ॥పల్లవి॥

మంచముపై నీవుండి మచ్చిక నాతఁడు రాఁగా
ఇంచుకంతఇన లేవ విది యేఁటిదే
పంచ నాతఁడు దిగువ పరపుపైఁగూచుండి
వంచుకొని నిన్నుఁ దనవద్దికిఁ దీసెఁగదే ॥అందు॥

వుద్దాలు మెట్టుకొని వొద్దికి నాతఁడు రాఁగా
వుద్దండాన నవి కడకూరుచవేమే
చద్దికి వేఁడికి నిన్ను జలకేళికిఁ దీసి
గద్దించి అంతలో నిన్ను గాఁగిలించెగదవే ॥అందు॥

వోరవాకిలి సేసె వొంటి నీవు లోన నుండి
రారమ్మన్నా నెదురుగా రావు గదవే
యీ రీతి శ్రీ వేంకటేశుఁ డిట్టె నిన్ను నేఁడు గూడె
తారుకాణ రతులెల్ల తలఁపించెఁగదవే ॥అందు॥ **183**

**భావదర్పణము:**

అన్నమయ్య ఈ కీర్తనలో దేవి చెలికత్తెయై ఆమెతో యేమంటున్నారో వినండి. నేటి భాషలో చెప్పాలంటే, దానికి "దానికీ సరిపోయింది. అతగాడే (స్వామియే) జాణ, ఆయన మందెమేళమున (చనువుతో) నిన్ను మన్నించాడు కదటే!! ఇంకాయేమి?" నీవు మంచముపైన వుండగా అతగాడు లోనికి వస్తే కొంచెమైనా లేవవా? ఇదేమిటమ్మా? నీ సమీపముగా అతడు క్రింద పరుపుపై కూర్చుండి నిన్నేవంచుకొని తన వద్దకు తీసికొనినాడు కదే! చెప్పులను వదలి మెల్లగా అతగాడు రాగానే, చొరవగా వాటిని తీసి ఒకచోట కుదురుగా పేర్చవేమమ్మా? చద్దికి వేడికి (పొద్దునా, మధ్యాహ్నము) అతడు నిన్ను జలకేళికి రమ్మని, అంతలోనే పొగరుతో నిన్ను కౌగలించినాడు కదవే! ఓరగా వాకిలి మూసి వొంటరిగా నువ్వు లోపల వుంటే అతగాడు నిన్ను రారమ్మన్నా యెదురుగా రావు కదవే! ఈరీతి ఆ శ్రీవేంకటేశ్వరుడు సులభముగా నిన్ను కూడినాడు. తన ప్రేమకు నిదర్శనం రతులలో చూపినాడు కదవే!

★ **ఉద్దాలు** – చెప్పులు ★ **తారుకాణ** – నిదర్శనం





సంఖ్య : 301 సంపుటము : XV పుట: 203 రాగం : ముఖారి

**18** నేనిఁక వెఱవను నీవు నాకుఁ గలవు
శ్రీనాథ ని న్నెఱిఁగితి చేకొని రక్షింతువు ॥పల్లవి॥

మొల్లమి నే నొకజన్మమున నిన్నుఁ గొలువఁగా
తొల్లి జన్మము లెత్తిన దుఃఖము వాసె
యిల్లిదే యీ దేహమున యిటు నీ యచ్చు మోవఁగా
చిల్లరదేహములు మోచినచింత లుడిగె ॥నేనిఁక॥

యిల ని నొన్నకనిమిషమిటు ధ్యాసము సేయఁగా
నలిఁ బోయిన కాలము నష్టి దీరెను
చలపట్టి నీ దాసులసహవాసము గల్గఁగా
నల మాయలో నీఁదిన యల పెల్లఁ బొలిసె ॥నేనిఁక॥

కనుఁగొని వేడ్కతో నీ కన్నులెదుటఁ బడఁగా
ఘననరక మందిన కాఁక మానెను
యెనలేక శ్రీవేంకటేశ నిన్నుఁదలఁచఁగా
వెనకటి యజ్ఞానపు వెగ టెల్లాఁ గడచె ॥నేనిఁక॥ **301**

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య భక్తిపూర్వకంగా స్వామితో యేమంటున్నారో వినండి. ఓ శ్రీనాథా! నేనిక దేనికీ భయపడను. యెందుకంటే... నాకు అండగా నువ్వు వున్నావు. నిన్ను తెలిసికొనినాను. శరణాగత రక్షకుడవైన నీవు నన్ను తప్పక రక్షించెదవు. నేను నా గతజన్మలలో యేదో ఒక జన్మలో నిన్ను కొలిచివుంటాను. దానివల్ల అంతకు పూర్వపు జన్మలదుఃఖమంతా తొలగిపోయింది. ఇదిగో ఇప్పుడు ఈ జన్మలో ఈ దేహం ఇచ్చావు. నీ యచ్చుమోవగా (నీశంఖ చక్రముద్రాధారణ సశాస్త్రీయంగా నా ఈ శరీరంపై ధరించగానే) తుచ్ఛమైన మానవదేహాలకు సహజమైన చింతలన్నీ తొలగిపోయినవి. స్వామీ! నాకు గొప్ప ఏకాగ్రత కూడాలేదు. ఒక్క నిమిషమాత్రం నిన్ను ధ్యానించగలను. నా గడచిన కాలమంతా నేను నష్టపరచుకొన్నాను. కాని ఆ ఒక్కనిమిషం ధ్యానమే ఆ నష్టాన్నంతా పూడ్చింది. పట్టుదలతో నీదాసులతో సహవాసము చేశాను. అంతవరకు నీమాయకు లొంగి సంసార సాగరంలో ఈదులాడిన నా అలసటంతా తొలగిపోయింది. నేనేమిటో తెలిసికొని నిన్ను దర్శించగా తొల్లిటి జన్మలలో నేను (నా జీవుడు) అనుభవించిన నరక బాధలన్నీ తొలగిపోయినవి. సాటిలేని వో శ్రీవేంకటేశ్వరా! నేను నిన్ను ధ్యానించగా నా గత అజ్ఞానమంతా నశించిపోయింది తండ్రీ!

★ **నలిబోయిన** – నలిగిపోయిన ★ **వెగటు** – చీదర

సంఖ్య : 266 సంపుటము : XXVII పుట: 180 రాగం: దేవగాంధారి

**19 మరిగినమీఁద నయ్యా మనమెంచుకొన్నట్టె**
**కరి (ర?) కరిఁ బెట్టకురే కడుఁగడు మీరు** ॥పల్లవి॥

**తలఁచఁగఁ దలఁచఁగ తానే యీడకు విచ్చేసె**
**కలుచ పరచకురే కాంతలాల**
**నెలకొన్న రమణుని నేనే సాదించేఁగాని**
**అలరి యప్పటి మాఁటలాడకురే మీరు** ॥మరి॥

**మన మాడేమనఁగానే మాటలాతఁడే యాడె**
**మనసు విరుచకురే మగువలాల**
**వెనకముందరికెల్లా వేడుక సేసేఁగాని**
**చెనకి యాతని రట్టు సేయకురే మీరు** ॥మరి॥

**చెఱఁగు నేఁబట్టఁగానే చేరి యాతఁడు కూడె**
**గుఱిగా దూరకురే కొమ్మలాల**
**తఱి శ్రీ వేంకటేశుఁడు తాను నేను నొక్కటే**
**యెఱుఁగు నన్నియు నేరా లెంచకురే మీరు** ॥మరి॥ **266**

**భావదర్పణము:**

అన్నమయ్య చెప్పిన ఈ సరసకీర్తనలో దేవి తన చెలికత్తెలకు స్వామిపై ఆగ్రహించవద్దని నచ్చచెబుతున్నది. అతగానిని మరగనివ్వండే (కోరికతో ఆశపడనివ్వండే). మరగిన మీదట మనము అనుకొన్నట్లే అవుతుంది. మీరు ఆయనను కడుగడు (అత్యధికముగా) కరకరి బెట్టకురే (ద్వేషము కలుగునట్లు చేయకండే). ఆయనగురించి నాకు తెలిసింది చెప్పనా? నాగురించి తలచుకొని, తలచుకొని తానే ఇక్కడకు వస్తాడు. ఓ కాంతలారా! ఆతనిని కలుచపరచకురే (కలతపెట్టకండే). ఇక్కడకు వచ్చి కాస్త స్వాంతన పడినాక ఆ సాధింపు నేనే చేస్తానులేవే. మీరు మాత్రం అప్పటి (విరసపు) మాటలు మాట్లాడకండే. ఆయన ముంగిలా యెంత తడవోవుండడు. మనం మాట్లాడటం మొదలుపెట్టగానే, తను కూడా నాతో మాటలు కలుపుతాడు. ఓ మగువలారా! ఈలోగా అతగాని కోమలమైన మనస్సును విఱిచివేయకండే. ఆయన మన ముందువొకలాగ వెనకవొకలాగ వుండడు. ఎల్లవేళలా వేడుకకాడే. అతనిని నొచ్చుకొనేట్లు చేసి ఆతనిని వీధిన బెట్టకండే. అంతెందుకు నేను ఆతని పీతాంబరపు కొంగుపట్టుకోగానే ఆతడే నన్ను కూడినాడు. ఆతనినే లక్ష్యముగా నిందించకండే. ఆయన శ్రీవేంకటేశుడు, నేను అలమేలుమంగను. నిజానికి మేమిద్దరమూ వొక్కటేనే. ఆయన సర్వజ్ఞుడు. ఇంకా నేరాలెంచకండే.

★ **చెఱగు** – ఉత్తరీయపుకొంగు ★ **సాధించు** – దెప్పు





సంఖ్య : 307 సంపుటము : XV పుట: 207 రాగం : కేదారగౌళ

**20 సులభమున నున్నది సుజ్ఞానము**
**కలఁ దన్నవారికి కామనిధానమవు** ॥పల్లవి॥

**విరసించి వెఱచితే వెంటఁ బెట్టు భూతములు**
**పరగ నీవైతే నభయ మిత్తువు**
**కెరలి భక్తి సేసితేఁ గిందుపరతు రింతులు**
**అరసి నీవైతే నీయంతవానిఁ జేతువు** ॥సులభ॥

**బంటులైనవారిఁ గంటే పనిసేయింతు రేలికె-**
**లంటివారి భారము నీవైతే మోతువు**
**జంట మొక్కేవారిఁ గంటే చౌక సేతు రితరులు**
**కంటులేక నీవైతే ఘనులఁగాఁ జేతువు** ॥సులభ॥

**వినయపువారిఁ గంటే వేసరుదురు దొరలు**
**అనిశము నీవయితే నాదరింతువు**
**వొనర శ్రీవేంకటేశ వొద్దిక నీ దాసులు**
**కనుఁగొని నమ్మితేను కరుణింతువు** ॥సులభ॥ **307**

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య చెబుతున్న ఈ అధ్యాతమ్మ కీర్తనలో పరమాత్మకు ఇతరులకు గల వ్యత్యాసాన్ని వివరిస్తున్నారు. ఇది తెలియుటే సుజ్ఞానము. అది అతి సులభమైనది. ఇది సుజ్ఞానమని నమ్మినవారికి కోర్కెలు తీర్చే నిధానము. ప్రభూ! భూతమనేది మన భయంలోనే వుంటుంది. విరసముతో భయపడితే అదీ వెంటబడుతుంది. కాని నీవైతే ఆ భయాన్ని పారద్రోలి అభయమిత్తువు. మా చెంతనుండే ఇంతులు వారిపై శ్రద్ధతో కూడిన ప్రేమ (భక్తి) చూపిస్తే కిందుపరతురు (లోకువగా చూతురు). కాని నీవైతే ప్రేమతో నీ అంతవానిని జేతువు. దేవా! ఈ భువిలో యేలికలందరు బంటు కనబడగానే గొడ్డు చాకిరి చేయిస్తారు. నీవైతే అటువంటి బంట్ల భారమును మోసెదవు. ఇక్కడ లోకులందరు తమకు మొక్కెవారిని చూస్తే చౌకసేతురు (చులకనగా భావింతురు). కంటు (పగ) లేక నీవైతే ఘనులుగా చేతువు. స్వామీ! మేము మన్నించే దొరలు తమకు వినయము చూపించే వారిని చూచి విసుగు చూపింతురు. నీవైతే నీపట్ల వినయముగానున్నవారిని యెప్పుడూ ఆదరింతువు. ఓ శ్రీవేంకటేశ్వరా! ఒదిగి వుండే నీదాసులు నీ తత్త్వం కనుగొని నిన్ను నమ్మితే నీవు తప్పక వారిని కరుణింతువు.

★ **అంటివారు** – అటువంటివారు ★ **వేసరుదురు** – విసుగు చూపింతురు

సంఖ్య : 388 సంపుటము : XVII పుట: 224 రాగం : శంకరాభరణం

**21 నీకుఁ బోదు నాకుఁ బోదు నీ వెట్టు సేసినా జేయి**
**సాకిరివంటిది నా జవ్వన మిందుకును ॥పల్లవి॥**

**చిగురువంటిది నా చిత్త మిదె నీమీఁదఁ**
**దగిలి విడువదు నీ తగురూపు**
**తగరువంటిది నా తమకము మీద మీఁద**
**అగడుసేయుచు నీ యాయాలు దా కీని ॥నీకు॥**

**పచ్చనవంటిది నా పలుకు నీ యెడకును**
**అచ్చుమై చూడఁ జూడఁగ నందమై యుండు**
**నిచ్చెనల వంటివి నా నిండుఁ గోరికలు నీకు**
**హెచ్చినవలపు తల కెక్కఁ జేసె యందుకు ॥నీకు॥**

**గాలమువంటిది నా కౌఁగిటికూటమి నీకు**
**తూలి మతి యెందుకును తొలఁగ రాదు**
**తాలమువంటిది నా తగులమి నీమీఁద**
**మేలిమి శ్రీవేంకటేశ మీఁదాఁ గిందాఁ బాయదు ॥నీకు॥ 388**

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య వినిపిస్తున్న సరస కీర్తనానాస్వాదించండి. నేటి తెలుగులో చెప్పాలంటే ఈ పల్లవినిలా వివరించవచ్చును. స్వామీ! నీకూ నాకూ ముడిపండింది. ఇక నీకూ తప్పదు, నాకూ తప్పదు. నీవేమి చేస్తావో నీ ఇష్టం. దోషము నాదే అయితే నా యౌవనమే ఇందుకు సాకిరి (సాక్షి) దేవా! నా చిత్తమేమో చిగురువంటిది. అది నీమీద తగిలి విడువనంటుంది. నీ సమ్మోహకరమైన రూపము తగరు (పొట్టేలు) వంటిది. అది నా మోహమును అగ్నివలె జ్వలింపజేస్తున్నది. అది నీకామహోమాగ్ని అయినది. నా పలుకు చిలుక పలుకు వంటిది. నీ వలపు పంజరమే దాని అందమైన వాసము. నిండైన నా కోరికలు నిచ్చెన వంటివి. అది యెంత ఎత్తువున్నా యెక్కాలనే కోరిక పోదు. అందుకని అది అన్నిటికంటె ఎత్తైన వలపును నా తలకు యెక్కునట్లు చేసినది. స్వామీ! నా కౌగిటిలో నీ కూటమి "కాలము" వంటిది. ఎందుకంటే కాలము ఎలా తొలగనివ్వదో నీకౌగిలికూడా తూలి విడరానిది. ప్రభూ! నీపైన నా ఆసక్తి తాళము వంటిది, అది స్వచ్ఛమైన బంగారమువంటి శ్రీవేంకటేశునికి బిగించబడింది. దానినెవరూ విడదీయలేరు.

గమనిక : ఈ కీర్తనను యథాతథంగా వివరించడం నా శక్తికి మించిన పని

★ **పచ్చన** – చిలుక ★ **తగులము** – ఆసక్తి





సంఖ్య : 154 సంపుటము : XXVII పుట: 104 రాగం : భల్లాటి

**22 ఇటువంటినే నీకు యేవి బాఁతెని వచ్చేవు**
**యెటువంటి నేర్పరివి యేమని నుతింతును ॥పల్లవి॥**

**మనసు మర్మ మెరిఁగి మాటలాడనేర్చు నాపె**
**నిను వెంగేలాడనేర్తు నేనైతేను**
**పెనఁగక నీతో నాపె ప్రియము చెప్పఁగనేర్తు**
**చనవు సేసుక నేను సాదించ నేర్తును ॥ఇటు॥**

**మిక్కిలి చిత్తమెరిఁగి మెలఁగఁనేర్చు నాపె**
**పిక్కటిల్లుఁ జన్నులు పైఁబెట్టనోపుదు**
**గుక్కక నీ చేఁతలెల్ల గుట్టుసేయ నోపు నాకె**
**వెక్కసపు నీమోవి వెలయిచ్చ (వెలయించ?) నోపుదు ॥ఇటు॥**

**ననుపు సేసుక నీతో నవ్వ నాపె కడు జాణ**
**నిను నెచ్చరించి కూడ నే జాణను**
**యెనసితి శ్రీ వేంకటేశ్వర మిమ్మిద్దరిని**
**యినుమడి నీవంక నిద్దరు జాణలము ॥ఇటు॥ 154**

**భావదర్పణము:**

ఈ కీర్తన అన్నమయ్య యెలా చెప్పారంటే దీంట్లో నాయిక శ్రీదేవి, ప్రతినాయిక అన్నమయ్య భావనా సుందరి. ఈ విధంగా కాక నాయిక అన్నమయ్య ప్రతినాయిక శ్రీదేవిగా కూడా చెప్పవచ్చును. మన అమ్మ ప్రతినాయిక అవటం మనకిష్టం వుండదు కనుక నేను ఇలా వివరిస్తున్నాను. అన్నమయ్య శ్రీనివాసుని వలపుకత్తె. ఆమె యేమంటున్నదో వినండి మరి. స్వామీ! నీవు శృంగారరాయడువు. ఇటువంటి నీకు నాపై యేమి "బాఁతి" (భ్రాంతి) వుంటుందని నాదగ్గరకు వస్తావు. నీవు యెంత నేర్పరివి (జాణవు) నిన్నేమని పొగడనయ్యా? నేనెంత అల్పురాలను, ఆమె (శ్రీదేవి) యెంత నేర్పరి? నీ మనస్సులోని మర్మమెరిగి మాట్లాడుతుందామె. నీతో వ్యంగ్యంగా మాట్లాడటంలో నేర్పు నాది. నీతో వాదులాడక ప్రియసంభాషణ ఆమె చేస్తుంది. చనువు తీసికొని నిన్ను సాధించటంలో నేర్పరిని నేను. దేవా! నీ మనసు తెలిసి మెలుగుటలో నేర్పరి ఆమె. చెలరేగే కుచగిరులు నీపై నొత్తుతూ నీపై బెట్టుటలో నేర్పరిని నేను.నీవు యేమి చేసినా నిన్ను అనుమానించక గుట్టుగా వుండే సౌమ్యురాలామె. వెక్కసమగు (దుర్లభమైన) నీ మధురాధరమును మెరిసేట్లుచేసే ప్రజ్ఞ గలదానను నేను. అనురాగము చూపించి నీతో నవ్వుతుంటుందామె. నిన్ను దబాయించి కూడుటలో తగినదానను నేను. అతిశయించిన ఓ శ్రీవేంకటేశ్వరా! మమ్మిద్దరినీ ఇనుమడి (రెట్టించి) కూడితివి. మరి అట్టి మేమిరువురము జాణలమే.

★ **గుక్కక** – అనుమానించక ★ **ననుపు** – అనురాగము

సంఖ్య : 183 సంపుటము : XV పుట: 202 రాగం : దేవగాంధారి

**23 నీకేమిటికే గడమ నీకొఱకు నింత యేల**
**కైకొన్న నీ దాసులకే గడించేవు దేవుడ** ॥పల్లవి॥

**బ్రతుకేటి బ్రతుకెల్ల పైపై నాలుబిడ్డలకే**
**గతిగా సంసారులు గడియింతురు**
**యితవై జగత్తు లెల్ల యేలెడివిధ మెల్ల**
**తతి నీదాసులకేతలఁపెల్ల దేవుఁడ** ॥నీకే॥

**యెదుటనే తమరాజ్య మెక్కుడుగా నేలుటెల్ల**
**పదపడి తొత్తులకు బంట్లకేకా**
**పొదిగి లక్ష్మీపతివై భూపతివై యుండుటెల్ల**
**కొదలేని నీ దాసులకొఱకే దేవుఁడా** ॥నీకే॥

**బలిమిఁ గైదువ వట్టి పదిలమై కాచే దెల్ల**
**యిలఁ దనవారు సుఖియించుటకే కా**
**లలి చక్రమువట్టిన లావు లెల్లా నీ దాసులు**
**వెలసేటి కొఱకు శ్రీ వేంకటాద్రిదేవుఁడ** ॥నీకే॥ **183**

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య ఈ అధ్యాత్మ కీర్తనలో స్వామిని దేవుడా అని సంబోధిస్తూ యేమంటున్నారో వినండి. ఓ దేవుడా! నీకెందుకు, యే కడమ (కొఱత) వుంటుంది? ఇంతెందుకు, నీవు స్వీకరించిన నీదాసులకే నీవు గడించేవు (విశిష్టత కల్పిస్తావు) కదా! మా గురించి చెప్పుకోవటానికేముంది? సంసారులమైన మేము బ్రతికే బ్రతుకులో మా ఆలుబిడ్డలకోసమే సంపాదిస్తున్నాము. మరి హితుడవై ఈ జగత్తులను నీవు పరిపాలిస్తున్నది నీకోసం కాదు, నీ దాసులకోసం. దేవుడా! నీవెక్కడ మేమెక్కడ స్వామీ! ఇక మాలోకంలో రాజులు నీయెదుటనే తామే గొప్ప అని రాజ్యాలేలుతుంటారు. అదంతా దేనికోసం? తమ చుట్టూవున్న వారిని తమ తొత్తుల్ని, బంట్లనీ చేసికొనుటకే కదా! మరి నీవు మాత్రం లక్ష్మీపతివి, భూపతివి అయినది అంతులేని నీదాసుల కొరకేనయ్యా దేవుడా! మా రాజులున్నారే, వారు ఆయుధాలను ధరించి రక్షిస్తున్నది తనవారు సుఖించటానికే. కానీ లలి (ప్రేమగా) నీవు నీశంఖ చక్రాలను ధరించి బలవంతుడవైనది నీదాసులు వెలసేటి (వర్ధిల్లుట) కొఱకేనయ్యా! అందుకే ఓ శ్రీవేంకటేశ్వరా! నీవే దేవుడవు.

★ **కొదలేని** – అంతులేని ★ **తతి** – సమూహము





సంఖ్య : 70 సంపుటము : XXVII పుట: 47 రాగం : లలిత

**24 ఇప్పటినుండి మాటలేల**
**తప్పుమోపకుండితేను తారుకాణించరాదా** ॥పల్లవి॥

**సన్నలనే నీగుణము చాయకుఁ దేకుండితేను**
**నన్నుఁరఘూచి నీ వప్పుడు నగరాదా**
**చిన్ననాటి నా పంతాలు చెల్లించుకోకుండితేను**
**వున్నతితోఁ బెట్టరాని వొట్టు వెట్టరాదా** ॥ఇప్ప॥

**చుట్టరికాననే నిన్ను సూదు వట్ట కుండితేను**
**అట్టే నన్ను యెగసక్కే లాడరాదా**
**రట్టు సేసి నిన్నింటికి ఇట్టె రప్పించకుండితే**
**పట్టిన చలాన సిగ్గుపరచఁగరాదా** ॥ఇప్ప॥

**పచ్చిగా రతులఁ గిందుపడఁ జేయకుండితేను**
**కచ్చుపెట్టి మరి నీవు కాదనరాదా**
**ఇచ్చట శ్రీ వేంకటేశ యేలితివి నన్ను నేఁడు**
**మచ్చికలు చూపి నాతో మారుకొనరాదా** ॥ఇప్ప॥ **70**

**భావదర్పణము:**

చిత్తిణీజాతి స్త్రీవలె స్వామి ప్రేమికగా భావించుకొని అన్నమయ్య వినిపించిన ఈ సరసకీర్తన ఆనాటి తెలుగుతో పరిచయంలేని వారికి, తేలికగా అర్థంకాదు. పల్లవిని ఇలా చెప్పుకోవచ్చును. స్వామీ! ఇప్పుడేకదా! వచ్చావు. ఇప్పటినుండే సూటిపోటి మాటలెందుకు? నా తప్పునెత్తి చూపక సోదాహరణంగ 'నీతప్పు ఇది' అని నిరూపించరాదా! స్వామీ! చీకటిపడే వేళకు నీ గుణమును బయటపెట్టకపోతే అప్పుడు నన్ను జూచి పకపకా నవ్వరాదా? మన తొలినాటి నా పంతములను నేను చెల్లించుకోలేకపోతే అప్పుడు నీవే నెగ్గావని పెట్టరాని వొట్లు అప్పుడు పెట్టుకోరాదా? ప్రభూ! మన మధ్య చుట్టరికంతో నేను నీజ్ఞాతినని నిరూపించకపోతే అప్పుడు ఈ యెకసక్కేలు ఆడరాదా? రట్టుసేసి (యాగీచేసి) సులువుగా నిన్ను మా ఇంటికి రప్పించుకోకపోతే నాపట్టుదలను అప్పుడు నవ్వులపాలు చేయరాదా? స్వామీ! నేను చూడటానికి 'రివట'లా వున్నాను కాని, నిన్ను పచ్చిగా రతికేళిలో వోడించకపోతే అప్పుడు పగబట్టినట్లు నన్ను కాదనరాదా! ఓ శ్రీవేంకటేశ్వరా! ఏదియేమైనా ఇచట నేడు నన్నుకూడి యేలితివి. చనువుగా మచ్చిక చూపి నన్ను మారుకొనరాదా (ఢీకొనరాదా?)

★ **యెగసక్కెము** – యెగతాళి ★ **కచ్చుపెట్టి** – పగబట్టి

సంఖ్య : 167 సంపుటము : XV పుట: 111 రాగం : సామంతం

**25 అచ్చముగా శ్రీహ రింక అడ్డమాడ వెరతు**
**తెచ్చి నన్ను తిద్దుకొమ్మీ దేవుఁడ నీవు** ॥పల్లవి॥

**నెరుసు లెంచేనంటే నేనా నీకు నెదురు**
**కరుణించి వొకరీతిఁ గాతువు గాక**
**వొరగంట బంగారు వొరతురు గాని మరి**
**సరిగాఁ బెం కొరసితే సాటి వచ్చీనా** ॥అచ్చము॥

**మనసు సోదించేనంటే మంచివాఁడనా నేను**
**ఘనుఁడవు నీవు నన్నుఁ గాతువు గాక**
**పనికి వజ్రము సానఁ బట్టితే మిం చెక్కుఁ గాక**
**పెనఁ బిడుక రాచితే పిప్పి గట్టదా** ॥అచ్చము॥

**మొక్కఁగా రక్షించేనంటే మొదల సుజ్ఞానినా**
**గక్కున శ్రీ వేంకటేశ కాతువు గాక**
**నిక్కి అద్దము దోమితే నీడ గానవచ్చుఁ గాక**
**ముక్క మూఁకుడు దోమితే మోము గానవచ్చు నా** ॥అచ్చము॥ **167**

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య చెప్పిన ఈ అధ్యాత్మ కీర్తన నాస్వాదించండి. ఓ శ్రీహరీ! ఇంక నీకు అడ్డము (కాదని) చెప్పాలంటే భయమయ్యెను. నీవు పరమాత్ముడవు. తెచ్చి (నన్నువుద్ధరించి) దిద్దుకోవయ్యా! నీవే గనుక నా నెరుసులు (కళంకములు) యెంచెదనంటే నీకు యెదురుంటుందా? నన్ను కరుణించి ఒకే విధముగా కరుణించుము తండ్రీ! ఎవరైనా బంగారం కావాలనుకొంటారు గాని, మట్టిపెంకు కోరుకొంటే అది సాటివస్తుందా? నా మనస్సులో సోధించి నిన్ను కనుగొనేటంత మంచివాడనా? నీవు ఘనుడవు కాబట్టి నన్ను రక్షింతువు. వజ్రాన్ని సానబట్టితే గొప్ప రత్నమవుతుంది కాని పెద్ద పిడుక (పిడక)ను సానబట్టితే యేమవుతుంది? నుగ్గునుగ్గు అవుతుంది కదా! నీకు మొక్కిన వెంటనే రక్షించేటంత సుజ్ఞానినా నేను? నీవు శ్రీవేంకటేశ్వరుడివి కావున రక్షించుచున్నావు. ఎక్కడన్నా అద్దమును తెచ్చి బాగుగా తోమితే (కడిగితే) చక్కగా నీడ (ప్రతిబింబం) కనబడుతుంది కాని, ముక్కపోయిన మూకుడును తెచ్చి యెంత తోమినా ముఖము కనబడుతుందా?

★ **రాచితే** – తోమితే ★ **సుజ్ఞాని** – అధ్యాత్మికజ్ఞాని





సంఖ్య : 98 సంపుటము : XXVII పుట: 66 రాగం : ఆహరినాట

**26 ఇంక నిన్ను నేమనేది యెరిఁగితి నీ గుణాలు**
**అంకెలనే తమిరేఁచి యలయఁజేసితివి** ॥పల్లవి॥

**నగేవంటా నుంటిఁగాని నాలిసేసె పొద్దువుచ్చి**
**పగలు సాదించేది భావించనైతి**
**యెగసక్కేల నేమీనెఱఁగనిఁదాన నన్ను**
**తెగరానిబాసలిచ్చే తెల్లవారించితివి** ॥ఇంక॥

**మెచ్చేవంటా నుంటిఁగాని మేకులకు మాటలాడి**
**గచ్చులఁబెట్టేది యెరఁగలేనైతి**
**బచ్చన సరసముల పయ్యదలో చేయి చాఁచి**
**తచ్చనమైసోఁకులనే తనివందించితివి** ॥ఇంక॥

**కూడేవంటా నుంటిఁగాక కోక గప్పి నిద్ర వుచ్చి**
**యీాడ గెలిసేసేది యెంచనైతి**
**తోడనే శ్రీ వేంకటేశ దొరయ నన్నేలితివి**
**వీడెమిచ్చి యిన్నిటాను వెలయఁజూచితివి** ॥ఇంక॥ **98**

**భావదర్పణము:**

అన్నమయ్య వినిపిస్తున్న ఈ సరసకీర్తనలో ఆయన స్వామి ప్రియురాలివలె యెలా దెప్పుతున్నారో చూడండి. స్వామీ! నీ గుణమేమిటో నేనెరిగితిని. ఇంక నిన్నున్ యేమనేది? అంకెలనే తమిరేచి (వశపరచుకొని తన్మయత్వముపెంచి) నన్ను అలయజేసితివి స్వామీ! నాతో నవ్వుతూ గడుపుతావని ఆశించాను. నన్ను పరిహాసానికి గురిచేసి పొద్దుపుచ్చుతావని, పగలంతా సాధిస్తుంటావని వూహించలేకపోయాను. ఎగసక్కేలాడుట నెరుగని నన్ను అంతులేని బాసలతో తెల్లవారేట్లు చేస్తావని అనుకోలేదు. స్వామీ! నన్ను పొగడుతూ వుంటే నీచెంతవుండాలని వుంటుంది. కాని సూటిపోటి మాటలని గచ్చుల బెట్టేది (మాయ చేసేది) నేనెరగనైతిని కదా! నీవు సరసుడవే, కాని బచ్చన (కపటపు) సరసముతో నా పయ్యెదలో చేయివేసి, తచ్చనమైన సోకుల (కుంటిసాకులతో నా శరీరాన్ని తాకుతూ) తృప్తిపరచెదవని భావించనైతిని. స్వామీ! అంత ప్రేమ చూపిస్తే నువ్వు నన్ను కూడెదవని ఆశించాను. కాని చీరె నాపై కప్పి నిద్రపుచ్చుతావనుకోలేదు. ఇలా నన్ను గేలిచేస్తావా? ఇదిట్లా వుండగానే ఓ శ్రీవేంకటేశ్వరా! నీవు దొరవై నన్నేలితివి. నాకు నీ ఆహ్వాన తాంబూలమిచ్చి అతిశయింపజేసితివి.

★ **మేకులకుమాటలు** – సూటిపోటిమాటలు ★ **వీడెము** – తాంబూలము

సంఖ్య : 78 సంపుటము : XV పుట: 52 రాగం : లలిత

27 హరిబంట హరిబంట హరిబంటను మాపైఁ
దర వేల మమ్ము నిఁకఁ దడవకురో ॥పల్లవి॥

పంచేంద్రియములాల బడి బడి మీ పంపు
కొంచక సేసితి నిఁక గొలువ నోప
వంచన లేక హరివారకము లందుకొంటి
యించుకంత గడి చిది యియ్యఁగదరో ॥హరి॥

కట్టిడి యాసలాల కలకాలము మీకు
వెట్టి సేసి వెట్టి సేసి వేసరితిని
గుట్టుతో నే హరిచేతికొంగుబత్య మందుకొంటి
గట్టిగాఁగ నుత్తరువు కల దించరో ॥హరి॥

అనుగుఁ బ్రాయపు మోహములాల యిన్నాళ్ళు
చనవరినై మీసరి నుంటిని
ఘనుఁడైన శ్రీవేంకటపతిఁ గొలిచితి
వెనకకు వీడుకోలువీడె మియ్యరో ॥హరి॥ **78**

**భావదర్పణము:**

అన్నమయ్య "దాసభక్తి" కీర్తననాస్వాదించండి. "జనులారా! నేను హరి బంటును. ముమ్మాటికీ హరి బంటునే. మాపై తరవు (నిర్లక్ష్యము?) యెందుకు? ఇక మమ్ము తడవకురో (విచారించుటకు ప్రయత్నించకండయ్యా!" అంటున్నారు. ఓ పంచేంద్రియములారా! క్రమక్రమముగా మీకు ఇంతకాలము సంకోచించక చెప్పినట్లు చేశాను. ఇకపై మిమ్ము కొలువలేను. నేను మోసము లేకుండా హరి నుండి నా బ్రతుకును చేబదులుగా తీసికొన్నాను. కొద్దిగానైనా ఆ ఋణము తీర్చుకోనివ్వండిరా!! నన్ను కట్టడిచేసే ఆశాపాశములారా! కలకాలము మీకు వెట్టిచాకిరి చేసీ చేసీ వేసరితిని (విసిగిపోయాను). మీకు తెలియకుండా శ్రీహరిదగ్గర కొంగుబత్యము (ప్రయాణపు ఖర్చుకోసం కొంగులో ముడికట్టి తీసుకుపోయే దారిఖర్చు) తీసికొన్నాను. అందుకు గట్టి ఉత్తరువులు కూడా వున్నాయి. వాటిని (కొంగుబత్తెములను) అందుకొని నన్ను వదలివేయండి. యౌవన సహజమైన మోహములారా! ఇన్నాళ్ళూ మీ చనవరినై (స్నేహితుడనై) మీవెంటవున్నాను. ఆ రోజులు పోయాయి. నేడు నేను శ్రీవేంకటేశుని కొలిచితిని. మీరు (మోహములు) వెనకకు మరలిపోతూ ఇదిగో ఈ వీడ్కోలు తాంబూలం అందుకోవటానికి నాచేతికివ్వండి.

★ **వారకము** – చేబదులు ★ **అనుగుప్రాయపు** – యౌవన సహజమైన





సంఖ్య : 92 సంపుటము : XXVII పుట: 62 రాగం : పాడి

28 పడఁతు లిందరిలోనా బత్తి నాకే నెరపీని
వుడివోనిచేఁతల నన్నోడించవలెనా ॥పల్లవి॥

ఆమని తనరతుల నలసి నే నుండఁగాను
యేమిటికి వేడుకొనీ నింకాఁ దాను
ప్రేమము గలవాఁడు ప్రియ మెంత చేసీని
సోమించి ఇప్పుడే నాకుఁ జూపఁగవలెనా ॥పడఁ॥

ముట్టి తన చెనకుల ములుకుచునుండఁగాను
అట్టె యేల తడవీని అప్పటిఁ దాను
దిట్ట తానే ఇన్నిటాను తెలిసి రిందరు నేఁడు
మెటి(ట్టి?) తన బీరాలు మెరయఁగ వలెనా ॥పడఁ॥

ననుపైన సరసాన నవ్వుతా నేనుండఁగాను
పెనఁగి యెంత కూడీనే బెరసి తాను
ఘనుఁడైన శ్రీ వేంకటపతి తానౌను
చనవిచ్చి యీవేళనే జట్టిగొనవలెనా ॥పడఁ॥ **92**

**భావదర్పణము:**

అన్నమయ్య పాడిన ఈ మధురభక్తి కీర్తనలో నాయిక తన చెలి (అన్నమయ్య)తో యేమంటున్నదో వినండి. ఇక్కడ ఇంతమంది పడతులున్నారు. కాని ఇతగాడు ఇందరిలోనూ నాకే బత్తినెరపీని (శ్రద్ధ చూపిస్తున్నాడు). ఉడివోని చేతల (చెడిపోని వినయపు చేతలతో) నన్ను గెలుచుకొన్నాడు అవునా? వసంతకాలపు రతులతో అలసిసొలసి నేనుండగా తాను ఇంకా నన్నెందుకు వేడుకుంటాడే? నేనంటే యెంత ప్రేమము కలవాడో, తాను నన్నెంత ప్రేమిస్తున్నాడో, దీక్షతో ఇప్పుడే చూపవలెనా? తన నఖక్షతములు ములుకులవలె వొకపక్క బాధిస్తుంటే తన విరసపు చేతలతో వాటిని నిమురుతూ ఇంకా బాధిస్తాడేలనే? నేడు వీటిని చూచి తాను దిట్టయని అందరికీ తెలిసిపోయింది. అంతటితో ఆగక పలువురి ముందు తాను బీరాలు పోవలెనా? ననుపైన (అనురాగముతో కూడిన) సరసోక్తులతో తనతో నవ్వుతూ నేనువుంటే, మోటుగా పెనవేసికొని యెంత కూడినాడే!! తానెవరు, ఘనుడైన శ్రీవేంకటేశ్వరుడు. ఆయన కూటమినెవరు కాదనగలరు? కాని నాకింత అనురాగమునిచ్చి యీవేళ నన్నిట్లు కైవసము చేసికొని భయపెట్ట వలెనా?

★ **బెరసి** – మోటుగా ★ **జట్టిగొను** – బయటపెట్టు

సంఖ్య : 79 సంపుటము : XV పుట: 53 రాగం : గుండక్రియ

**29 అటమీఁద మరి యేమి నావలలేదు సర్వ-**
**ఘటన లన్నియు హరిఁ గన్నదాఁకానే** ॥పల్లవి॥

**సరవితో వేదములు చదివేటి వెల్లాను**
**హరినామరుచి గన్నయందాఁకనే**
**సిరులతో యజ్ఞాలు సేసేటివెల్లాను**
**హరిసేవపరుఁడు దా నైనదాఁకానే** ॥అట॥

**చలపట్టి తీర్థాలు చరియించుటెల్లాను**
**వెలయఁగఁ గర్మాలు విడుదాఁకానే**
**మొలచిన తపముతో మునులై వుండే దెల్లా**
**తలఁపులో హరిరూపు తగులుదాఁకానే** ॥అట॥

**వేవేలుచందాల విజ్ఞాన మెల్లాను**
**కావించి హరిభక్తి కనుదాఁకానే**
**భావించే సకలోపాయము లెల్లాను**
**శ్రీవేంకటేశ్వరుఁ జేరుదాఁకనే** ॥అట॥ **79**

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య వినిపించిన ఈ కీర్తన పల్లవి కొంచెం క్లిష్టమే "అటుమీద మరియేమి నావలలేదు" అంటే నేటి తెలుగులో "అంతకు మించి, ఆపైన తెలుసుకోవలసినదేమియు లేదు" అని చెప్పవచ్చును. ప్రాపంచిక ఘటనలన్నీ హరిని తెలుసుకొనేదాకా బాగుంటాయి. ఆ తర్వాత అంతా శ్రీహరే. ఇంకేమీ లేదు. శ్రద్ధగా వేదాలన్నీ చదివినా, హరినామ మాధుర్యం తెలిసేదాకా మాత్రమే, గొప్పగా అనిపిస్తాయి. ఆపైన రుచించవు. సిరులతో (ధనవ్యయంతో) యజ్ఞయాగాదులు చేసేదంతా హరిసేవకుడుగా తాను మారినదాకానే. ఎందుకంటే హరిదాసుడై సేవచేస్తే అన్ని యజ్ఞాల ఫలం చేకూరినట్లే. చలపట్టి (పట్టుదలతో) తీర్థయాత్రలు సలిపేదంతా తన కర్మాలు విడుదాకానే (హరికి నీ సర్వకర్మల ఫలత్యాగం చేసేవరకే). అంటే అట్టిత్యాగికి తీర్థయాత్రలు చేయనవసరం లేదు. మునులై గొప్ప తపస్సులు చేసేదంతా తలపులలో హరిరూపం నిలుపుట కొరకే. అలా నిలుపగలవానికి ఏ తపస్సు అక్కరలేదు. అనేకరకములైన జ్ఞాన సముపార్జనంతా హరి భక్తి కలిగేదాకానే. హరి భక్తుడే జ్ఞాని. ఏరకములైన ఉపాయములనెన్నుకొన్నా అవి శ్రీవేంకటేశ్వరుని చేరేదాకానే. ఎందుకంటే... ఆ తరువాత "సర్వోపాయముల జగతి మనకతడే"... అంతే.

★ **మొలచిన** – చిగురించిన ★ **సరవితో** – క్రమముగా





సంఖ్య : 377 సంపుటము : XVII పుట: 218 రాగం : సామంతం

**30 ఏకాంత మిటు దొరకె నిఁక నేలే వో వదినె**
**పోకు వేమరు నీ కెడ వొద్దయ వదినే** ॥పల్లవి॥

**యిదె చూడు మాయిల్లు యీడనే వదినె**
**గుదిగొన్న యల పార్చుకొనఁగదవె వదినే**
**యెదిరించె మన వావు లెఱుఁగవా వదినె**
**తుదవలపు దిగఁదోయ దోసమే వదినే** ॥ఏకాంత॥

**యిద్దరికి నొక్కవయ సీడవునె వదినే**
**పెద్దరికమా యింత పెనఁగకువే వదినే**
**కొద్ది నీ వుంగరము గుఱుతు నాకేదే వదినే**
**బద్దులమాటలకుఁ బనిలేదే వదినే** ॥ఏకాంత॥

**నీ మనసుకొల దింక నే నెఱుఁగనే వదినె**
**కై మీరి కౌఁగిటికిఁ గలసితినె వదినే**
**యీమేర శ్రీవేంకటేశుఁ డనెవో వదినె**
**వేమరును నీవెంట విడువనే వదినే** ॥ఏకాంత॥ **377**

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య కూడా స్వామి వలపుకత్తె. అప్పుడు దేవి ఆమెకు 'అక్క' వరుస అవుతుంది. కాని తాను దేవిని 'వదినె'గా భావిస్తే పోటీవుండదని, తనపట్ల ప్రసన్నురాలై వుంటుందని దేవిని అలాపిలిచి తన మనస్సు వివరిస్తున్నారు. ఓ వదినా! మీ ఇద్దరికీ ఇట్లా ఏకాంతం దొరికింది. ఇప్పటికే చాలా ఆలస్యమైనది. పలుమార్లు దూరము కాబోకు. పోనీ మా ఇల్లు ఇక్కడికి అతి సమీపములో వున్నది. అక్కడికి వచ్చి వ్యాపించిన నీ అలసట తీర్చుకొనరాదా వదినా? నేను స్వామిని వలచుటచేత మన బాంధవ్యం యెదిరింపుకు గురైనది. ఆయనపై నాకు వలపు లేదనుట దోసమే వొదినా! కాని నీవే ఆయన వలపుల జవరాలివి. ఇది జగమెరిగిన సత్యం. శ్రీదేవి సర్వకాలములందు జవ్వనియే. వదినా! నాకది తెలుసు. ప్రస్తుతము నేనూ జవ్వనినే మనిద్దరిదీ ఒకే వయసు. నీ పెద్దరికము చూపి నాతో ఇంత పోట్లాడకమ్మా వదినా! అంత బాధపడబోకమ్మా వదినా. మీ శ్రీవారు తనగుర్తుగా నీ వేలికి తొడిగిన వుంగరం నాకెట్లా వస్తుందమ్మా? అది నీస్వంతమాయె. ఇంకా అసత్యపు మాటలతో పనేమిటే వదినా? ఇంకా నీ మనస్సెందుకు న్యూనత చెందుతున్నదో నేనెరగనమ్మా వదినా! హద్దులు దాటి ఆయనను కౌగలించి కలిసితినే వదినా? అయినా ఆ శ్రీవేంకటేశ్వరుడు ఎన్నిమార్లైనా నీవెంట విడవనన్నాడే వోవదినా.
గమనిక ః ఇది నా భావనకు తట్టిన వివరణ మాత్రమే.

★ **బద్దుమాట** – అసత్యము ★ **వావులు** – బంధుత్వాలు

సంఖ్య : 81 సంపుటము : XV పుట: 54 రాగం : లలిత

**31 ఆతుమ సంతోసపెట్టు టది యెఱుక తా-**
**నే తెరువు వొల్లకుండు టిదియె యెఱుక** ॥పల్లవి॥

**ముంచినబంధముల మునుఁగువడక తా**
**నంచల విడఁ దన్నుటది యెఱుక**
**చంచలపు విషయాల సగ్గుడు ముగ్గుడు గాక**
**యెంచి హరిఁ దలపోయు టిదియె యెఱుక** ॥ఆతుమ॥

**పాయని యర్థములకు బంటుబంటై తిరుగక**
**ఆయితమై మోసపోని దది యెఱుక**
**పాయపు కామినులతో పలుమారుఁ జేయుపొందు**
**హేయముగఁ దలపోయు టిదియె యెఱుక** ॥ఆతుమ॥

**ధరిమఁదఁ గల ప్రాణితతుల నొప్పించక**
**అరయఁగ సముఁ డవుట అది యెఱుక**
**గరిమిల శ్రీవేంకటపతి దాసుఁడై**
**యిరవొంద సుఖియించు టిదియె యెఱుక** ॥ఆతుమ॥ **81**

**భావదర్పణము:**

"ఎఱుక" అంటే జ్ఞానము అని అర్థం. పెదతిరుమలయ్య చెప్పిన ఈ చక్కని అధ్యాత్మ కీర్తనలో నిజమైన "ఎఱుక" యేమిటో వివరిస్తున్నారు. ఆత్మానందం పొందుటయే నిజమైన ఎఱుక. తాను యే అన్యమార్గమును అంగీకరించక హరిశరణు కోరుటే నిజమైన యెఱుక. ముంచి వేయగల బాంధవ్య బంధాలలో మునిగిపోక క్రమముగా విడదన్నుట (తన్ని విడిపించుకొనుటే యెఱుక). చాంచల్యము కలిగించి విషయవాంఛలలో సతమతముగాక యెంచుకొని శ్రీహరిని ధ్యానించుటే శ్రేష్టమైన యెఱుక. ఎన్నటికీ వీడని సంపద కోసం అఱ్ఱులు చాస్తూ వాటికి దాసానుదాసులై తిరుగక ఆయితమై (సిద్ధమై) మోసపోనిదేదో అదియే నిజమైన "ఎఱుక". జవ్వనముననున్న కామినులతో పలుమార్లు కూడు పొందులు హేయములు (అసహ్యకరములు) అని తలచుటే "ఎఱుక" పుడమిలోనున్న జీవులన్నీ ఆత్మల బహిర్గత రూపాలని కావున యే ప్రాణినీ నొప్పించరాదని అన్నిటితో సమభావన పొందుటయే నిజమైన జ్ఞానము. విశేష మహిమాన్వితుడైన శ్రీవేంకటేశ్వరుని దాసుడై నెలకొని సుఖించుటే అత్యుత్తమమైన జ్ఞానము... సాటిలేని యెఱుక

★ **సగ్గుడు ముగ్గుడు** – సతమతము ★ **బంటుకుబంటై** – దాసానుదాసులై





సంఖ్య : 435 సంపుటము : XV పుట: 292 రాగం : కాంబోది

**32 అటుగాన శరణంటి నపరాధము లెందుకు**
**తటుకున బ్రదికించి దయఁజూడవే** ॥పల్లవి॥

**యెంచరాని నేరములు యిన్నిఁ జేసి యేలికకు**
**వంచనతో మొక్కితే భావము గరఁగు**
**పొంచిపొంచి వెగటుగాఁ బోరినవాఁ డైనాను**
**మంచిమాటలాడితే సమ్మతి హితుఁడౌను** ॥అటు॥

**ఆనాజ్ఞ దోసినట్టి యాతఁడై నా యేలికకు**
**కానిక చేతికిచ్చి తేఁ గరుణ పుట్టు**
**మోసముతో సొమ్మెల్లా ముచ్చిలించి తిని వచ్చి**
**దీనతతో లెంకయైతే దిగులెల్లాఁ బోవును** ॥అటు॥

**వాలాయించి దూరుచేసి వచ్చియైనా యేలికెకు**
**వేళగాచి కొలిచితే వేడుక పుట్టు**
**యీలీల శ్రీవేంకటేశ యే జాతివాఁడై నాను**
**మూల నీ ముద్ర మోచితే మునుపే రక్షింతువు** ॥అటు॥

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య సంకీర్తన నాస్వాదించండి. స్వామీ! అందుకనే నీకు శరణన్నాను. శీఘ్రముగ నాకు బ్రతుకు (సద్వర్తన) నిచ్చి కరుణించవయ్యా! దాసుని తప్పులు దండముతోసరి అంటారు కదా! ఇంకా నా అపరాధముల నెంచుటేల? ఎంచరాని నేరములు చేసినా నేలబడి మ్రొక్కితే కొద్దిగానైనా కరుణాభావము కలుగుతుంది. అనేక పర్యాయాలు వంచనతో పోట్లాట పెట్టుకొన్న వాడైనా, తప్పు గ్రహించి ఇష్టపూర్వకంగా మంచి మాటలు మాట్లాడితే వాడు కూడా హితుడౌతాడు. ఆజ్ఞ నతిక్రమించినవాడైనా ఏలికకు కానుకలు సమర్పిస్తే వాడిపై కరుణ కలుగుతుంది. మోసం చేసి మొత్తం సొమ్ములు దోచుకొన్నవాడైనా దీనుడై నీబంటునని అంటే ఆ ప్రభువు వాడిని దిగులు పోవునట్లు ఆదుకొని క్షమిస్తాడు. నిర్బంధపెట్టి నిందించిన వానినైనా ఏలికను "అన్యధా శరణం నాస్తి" అని వేళలెంచక కొలిచితే పోనీలే అని వేడుక కలిగి క్షమిస్తాడు. అదే విధంగా, యే జాతి వాడైనా నీ ముద్రలు ధరిస్తే.... ఓ శ్రీవేంకటేశ్వరా! నీవు వాడిని అన్నిటికంటే ముందే రక్షిస్తావు.

★ **వాలాయించి** – నిర్బంధపరచి ★ **వెగటుగ** – విరసముగ

సంఖ్య : 9 సంపుటము : XV పుట: 6 రాగం : సాళంగనాట

**33 అట్టివాఁడఁ గనకనే హరి నీదాసుఁడ నైతి**
**వొట్టిన యపరాధము లొడ్డించుకో వశమా** ||పల్లవి||

**యెన్ని నేరాలైనఁ జేసి యేమిటాఁ దీరని తప్పు**
**వున్నతి నీ లెంక నైతే వూరకె పోవు**
**పన్ని పగసేసి వచ్చి బలవంతుని మరుఁగు**
**తన్ను దానే చొచ్చితేను దక్కిపోవుఁ బనులూ** ||అట్టి||

**వొడ్డిన సొమ్మెల్లాఁ దిని వూనిన ఋణమునకు**
**బిడ్డపేరు వెట్టితేను బీతి వాసును**
**అడ్డమై జగడగాని ఆడరానిమాట లాడి**
**ముడ్డిమీది కెత్తుకొని మొక్కితేనే పోవును** ||అట్టి||

**పాపమే కూడుగ నుండి పట్టి నారా యంటేను**
**చేపట్టి వైకుంఠ మిచ్చి చేరి కాచితి**
**యేపున శ్రీవేంకటేశ యిదీ వినే పో నేను**
**మూఁపున నీ యచ్చు మోచి ముందర నిలిచితి** ||అట్టి||

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య యేమంటున్నారో వినండి. ఓ శ్రీహరీ! నేను అట్టివాడను కాబట్టే నేను నీదాసుడనైనాను. నేను చేసిన అపరాధములనెన్నని చెప్పను? వాటినేకరువుపెట్టుట నాకు సాధ్యమా? ఎన్ని నేరాలు చేసినా పశ్చాత్తాపము చెంది, నీ బంటు అయితే వాడి తప్పులన్నీ తేలిపోతాయి. తప్పు చేసి వచ్చినా బలవంతుని ఆశ్రయిస్తే తనకి తానే దయవేడితే, పనులన్నీ సక్రమంగా నెరవేరుతాయి. గొప్ప ధనవంతుని వద్ద ఋణము తీసికొని తీర్చలేక అయ్యా! నన్ను మన్నించు నా బిడ్డకు నీపేరు పెట్టుకొంటాను, అంటే కరుణించకపోడు. ముడ్డిపైకెత్తి కాని కాళ్ళకు మొక్కినచో, పోట్లాట వచ్చే మాట అన్నా జగడము రాదు. పైగా దోషమూ మన్నించబడుతుంది. అన్ని పాపాలు చేసిన అజామీళుడు చచ్చే సమయంలో "నారాయణ" అన్నంతమాత్రాన వైకుంఠ ప్రాప్తిని పొందాడు. అటువంటిది నీదయ. ఓ శ్రీవేంకటేశ్వరా! ఇది విన్నాకనే నా మూపుమీద నీ శంఖుచక్రముల ముద్రలను పొంది వైష్ణవుడనయ్యాను, ప్రభూ!

★ **దక్కిపోవు** - చక్కబడుతవి ★ **మూపున** - భుజశిరము



హరినే అడుగరో ఆమాట

సంఖ్య : 114 సంపుటము : XV పుట: 76 రాగం : గుండక్రియ

**34 ఇన్నాళ్లు నందు నిందు యేమి గంటిని**
**అన్నిటా శరణు చొచ్చి హరి నిన్నుఁ గంటిని** ||పల్లవి||

**అంగనల పసఁ జిక్కి అలయికలే కంటి**
**బంగారువెంటఁ దగిలి భ్రమ గంటిని**
**ముంగిటి క్షేత్రము లంటి ముంచి వెట్టి సేయఁ గంటి**
**అంగవించి నేఁ జూచి అంతరాత్మ గంటిని**

**చుట్టాలఁ జేరి చూచి సుద్దులవావులు గంటి**
**మట్టు లేని వయసుతో మదము గంటి**
**వట్టి కామ్యములు సేసి వరుస మాయలు గంటి**
**పట్టి నారాయణ యని భక్తి నిన్నుఁ గంటిని**

**వింత చదువులవల్ల వేరే మతములు గంటి**
**పంతపు కర్మమువల్ల పాపము గంటి**
**యింతట శ్రీ వేంకటేశ యిటునా జీవభావము**
**చింతించి అందులో నీ శ్రీపాదములు గంటి**

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య ఈ కీర్తనలో ఏమంటున్నారో వినండి. ఇన్నాళ్ళు నా జీవితంలో అందునిందు (నా గత జీవితంలోను, నేటి నా శరణాగతి బొందిన జీవితంలోను) నేను యేమి కంటిని? ఓ శ్రీహరి నీకు శరణాగతుడనై నిన్నే కంటిని. ఇన్నాళ్ళూ స్త్రీల వ్యామోహంలో జిక్కి అలిసిపోయాను. బంగారం వెంట పరుగులుపెట్టి భ్రమలో తగులుకొన్నాను. నా ముంగిలి నా పొలము అనుకొని వాటికోసం వెట్టిచాకిరీ చేశాను. అటు తరువాత నా బలహీనతల నతిక్రమించి, నాలోని అంతరాత్ముని (హరిని) గంటిని. ప్రభూ! నా చుట్టాలతో సంబంధాలు పెట్టుకొని వాళ్ళ విషయాలలో తలదూర్చి వాచిపోయి చీకాకులు పడ్డాను. వయస్సు అందించిన మదముతో వెంపర్లాడాను. కోర్కెలు తీరక అవి వరుసగా పెరిగిపోతుంటే వాటి మాయలో పడ్డాను. ఇక ఇది పనికాదని పంతముతో నారాయణునిపై భక్తిని పొందాను. ఏవేవో పురాతన శాస్త్రాలు చదివి ఆ మతములో సతమతమయ్యాను.ఆ మతము చెప్పిన కర్మవల్ల పాపం మూట గట్టుకొన్నాను. ఓ శ్రీవేంకటేశ్వరా! ఆపైన నా జీవితం పరమార్ధం గ్రహించి అందులోనే నీ పాదపద్మములను కంటిని.

★ **అలయిక** - అలసిపోవుట ★ **అంగవించు** - ఆక్రమించు ★ **మట్టు** - మితి

సంఖ్య : 176   సంపుటము : XV  పుట: 117   రాగం : సామంతం

**35** ఎంచఁ బోతే మావల్ల నీ కే మున్నది
మించిన యీ పుణ్యమెల్ల నీ దింతే కాక ॥పల్లవి॥

పోయిన జన్మ మెఱుఁగ పుట్టిన పుట్టు గెఱుఁగ
కాయము గరఁగేది యెక్కడో యెఱుఁగ
యీయెడ నేమి దలఁచే నెట్టు ధ్యానము సేసేను
నీయంత రక్షించే మేలు నీదింతే కాక ॥ఎంచ॥

రేపటిసుద్దు లెఱుఁగ రేతిరిసుద్దు లెరుఁగ
పైపై సంసారముల భ్రమ యెఱుఁగ
చేపట్టి యెట్టు పూజించే సేవ నీ కేమి సేసేను
నీ పెంపునఁ గాచే మేలు నీ దింతే కాక ॥ఎంచ॥

నే నెవ్వఁడనో యెఱుఁగ నిలుక దేదో యెఱుఁగ
ఆనుకొన్న యీ జగము అంతా నెఱుఁగ
కోనల శ్రీవేంకటేశ కొలువ నే మెఱుఁగుదు
నే నని కైకొన్నమేలు నీ దింతే కాక ॥ఎంచ॥

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య వినమ్రతతో శ్రీహరికి యేమి నివేదిస్తున్నారో వినండి. ప్రభూ! యెంచిచూస్తే మా వల్ల నీకు జరుగుతున్న వుపకారమేమీ లేదు. పైగా మమ్మల్ని సంరక్షిస్తున్న పుణ్యమంతా నీదే. మేము కనీసం నీపై కృతజ్ఞతన్నా చూపుటలేదు. మేమేదో మాకంతా తెలుసు, యెన్నో చదివాం అని విఱ్ఱవీగుతుంటాము. కాని మాకు తెలిసిందేమిటి? నా పోయిన జన్మనెఱుగను, ఇప్పుడు యెట్లా పుట్టానో యెఱుగను, శరీరం ఎలా పెరిగిందో ఎలా ముసలిదైనదో ఎలా నశిస్తుందో యెఱుగను. నిన్నెట్లా తలుచుకోవాలో యెట్లా ధ్యానించాలో యెఱుగను. అయినా నన్ను దినదినగండాలనుంచి రక్షిస్తూనేవున్నావు. నేనెంత అజ్ఞానిని స్వామీ!! రేపేమి జరుగుతుందో తెలియదు. రాత్రి నేను నిద్రిస్తుంటే, యేమి జరిగినదో తెలియదు. ఈ సంసారముపై భ్రమ యెలాపోతుందో యెఱుగను. పూనుకొని నిన్నెలా పూజించాలో తెలియదు. అయినా నాకు మేలు చేస్తూనేవున్నావు. నన్నూ కాపాడుతూనే వున్నావు. పోనీ, నేనెవ్వడనో యెఱుగుదునా? నిలకడ యెట్లా వస్తుందో తెలియదు. పోనీ నేనుండే ఈ పృథ్వి నెరుగుదునా? నా ప్రాంతంలో కొన్ని వూళ్ళనైనా చూడలేదు. కోనలలో వెలసిన ఓ శ్రీవేంకటేశ్వరా! నిన్నెట్లా కొలువవలెనో యెఱుగను. అయినా నన్ను స్వీకరించి మేలు చేస్తున్నావు. అందుకే శరణంటిమయ్యా నీకు... పురుషోత్తమా!

★ **కోన** – కొండ వెనుకభాగము ★ **కరఁగు** – ద్రవించు





సంఖ్య : 389   సంపుటము : XV  పుట: 262   రాగం : నాట

**36** ఎక్కడ దాఁగఁగ వచ్చు నింక నీకును
పక్కన నీ దాసులెల్లా బ్రదికిరి యింకను ॥పల్లవి॥

పంతాన నెక్కడాఁ జిక్కువడనియట్టివాఁడవు
చింతల నీ కథలలోఁ జిక్కుకొంటివి
యెంతైనా నీ మహిమల నెంచరానివాఁడవు
దొంతర సహస్రనామాదుల నెన్నికైతివి ॥ఎక్కడ॥

సరుగ నెవ్వరిచేత సాధింపరానివాఁడవు
వొరసి నీ భక్తిచే సాధ్యుండ వైతివి
సురలకు నీ గుఱుతు చూపరానివాఁడవు
బిరుదులచే గుఱుతు పెట్టించుకొంటివి ॥ఎక్కడ॥

వేదములచే నీ రూపు వెదక రానివాఁడవు
పోదితో శ్రీవేంకటాద్రిఁ బొడచూపేవు
యేదెస నీ వొక్కఁడవే యేలికైనవాఁడవు
మేదిని యలమేల్మంగ మెడఁగట్టుకొంటివి ॥ఎక్కడ॥

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య యెంత నిష్కర్షగా స్వామిని యెదిరిస్తున్నారో చూడండి. ఓ కొండలరాయా! ఇంకా నీవు మానుండి యెక్కడ దాగగలవయ్యా? నీ దాసులకు నిన్ను యెలా పట్టుకోవాలో సులువుగ బోధపడింది. ఇక వాళ్ళు బ్రతికిపోయారు. నీవు పట్టుబడిపోయావు. ఏ పంతగాడికీ పట్టుబడని వాడవు నీవు. కానీ నీ కథాశ్రవణం జేసే చోట నీ అంతట నీవే పట్టుబడి పోతావు. ఏవిధంగానైనా నీ మహిమ యెంతటిదో నెంచరాని వాడవు, నీ సహస్రసామపారాయణ చేస్తే జ్ఞానం సిద్ధిస్తుంది. ఎవ్వరిచేత సాధింపబడని వాడవు భక్తిచేత సాధింపబడుచున్నావు. దేవతలు కూడా నినున యేవిధంగా గుర్తించవచ్చునో చెప్పలేకపోతున్నారు. అందుచేత దేవతలు నీ శౌర్యము చేతనే వారి రక్షకుడవని గుర్తించిరి. వేదములు కూడా నీ రూపమిట్టిదని తెలుపలేకపోతున్నాయి. అందుకనే మాబోటి సామాన్య మానవుల కోసం శ్రీవేంకటాద్రిపై పొడచూపినావు. అన్ని అర్చావతారములలో తిరుమలయ్యగా గుర్తించుటకు అలమేల్మంగమ్మను నీ వురముపై మోస్తున్నావు.

★ **పోదితో** – గుంపుగా ★ **ఒరసి** – విచారించి

సంఖ్య : 342 సంపుటము : XV పుట: 230 రాగం : ఛాయనాట

**37** **ఏల లోకులకుఁ జూపే విం(ద్రాదులఁ బితరుల**
**యీ లీల నిన్నుఁ బూజించే దెక్కుడు గాఁబోలును** ॥పల్లవి॥

**యిక్కువ గొల్లలుచేసే యిం(ద్రయాగము మాన్పి**
**నిక్కి కొండకుఁజేయించి నీవే భుజించితివి**
**వెక్కసమై కిరీటిగావించే శివపూజ మాన్పి**
**గక్కన మోఁకాలఁ బూజ గావింపించుకొంటివి** ॥ఏల॥

**ముంచి మీఁదుగాఁ జేసిన మునుల యజ్ఞాన్నములు**
**కొంచక నీవు దెప్పించుకొంటి వా సతులచేత**
**పొంచి దూర్వాసడిగిన భోజనము లటు మాన్పి**
**అంచెఁ బాండవుల బలుసాకునాఁ దృప్తైతివి** ॥ఏల॥

**సారె గోపికలిండ్ల జన్నెవట్టినది మాన్పి**
**నేరుపుతోఁ బాలు వెన్న నీవే యారగించితివి**
**ధారుణిలో వేదోక్త ధర్మము నీవే నిలిపి**
**కారణ మింతకు శ్రీవేంకటేశ నీ వైతివి** ॥ఏల॥

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య యేమంటున్నారో వినండి. ఓ కొండలరాయా! యెందుకు ఈ లోకులు వ్యర్థముగా ఇం(ద్రాది దేవతలను పరమపదించిన పితృదేవతలను పూజిస్తారు? వారందరికీ అధినాయకుడవైన పర(బహ్మావు, నిన్నే పూజిస్తే చాలదా? అదే అన్నిటికంటే యెక్కువకదా! ఇది నీవేనాడో ద్వాపరయుగంలో బాలకృష్ణయ్యగా నందాది గోపకులకు నచ్చజెప్పి గోవర్ధనగిరిని పూజించమన్నావు. ఆ నైవేద్యం నీవే భుజించావు. అర్జునుడు చేసే శివపూజ మాన్పించి, మోకాళ్ళపైబడిపించి నీకే పూజ చేయించుకొన్నావు. మునులు యజ్ఞంచేస్తే, వారి భార్యలచేత యజ్ఞాన్నమును తెప్పించుకొని తృప్తి చెందానన్నావు. నీవే యజ్ఞభోక్తవని అట్లా చెప్పకనే చెప్పావు. దుర్యోధనుని పన్నాగమునకు జిక్కి దూర్వాసుడు, అతిథిగా వచ్చిన తనకు శిష్యసమేతంగా భోజనం పెట్టమని, స్నానానికి వెళ్ళాడు. అక్షయపా(త్రను కడిగివేసిన (ద్రౌపది, భర్తలతోపాటు శ్రీకృష్ణుని (ప్రార్థించింది. కృష్ణుడు (ప్రత్యక్షమై పా(త్రను తెప్పించి చూస్తే అందులో చిన్న బలుసాకు తునక వుంది. అది తిని కృష్ణుడు (త్రేనిచి దూర్వాసునికి (త్రేనుపులు తెప్పించి మునిని తినలేననిపించాడు. గోపికలు జన్నెవట్టిన ఆవుల క్షీరమునుండీ నీవే పాలు వెన్నలను స్వీకరించినావు. అవనిలో వేదోక్తధర్మమును నిలుపుటకు శ్రీవేంకటేశ్వరా! నీవే కారణమైనావు.

★ **జన్నెవట్టిన** – దేవతలకై త్యజించిన ★ **కొంచక** – సంకోచించక





సంఖ్య : 358 సంపుటము : XV పుట: 241 రాగం : రామ(క్రియ

**38** **కంబములో వెడలితివి కరిరాజుఁ గాచితివి**
**పంబి యిన్నిటా నీకిది పనియటే శ్రీహరీ** ॥పల్లవి॥

**యెవ్వఁడూ మొఱవెట్టునో యిట్టె రక్షించే ననుచు**
**యెవ్వఁడూ నను‌ఁ బేర్కొనునో యింతటాఁ బలికేననుచు**
**యెవ్వఁడూ మదిఁ దలఁచునో యిక్కువఁ బొడచూపేననుచు**
**వువ్విళ్లూరఁ గాచుకొని వుందువటే శ్రీహరీ** ॥కంబ॥

**ఆపన్నుఁడు శరణంటే నడ్డము వచ్చే ననుచు**
**యేపొద్దు ధ్యానించువానికి యెదుటనుండే ననుచు**
**పైపైఁ బూజించేవానికి పాదములు చాఁచే ననుచు**
**వోపి యెప్పుడు గాచుకొని వుందువటే శ్రీహరీ** ॥కంబ॥

**అడిగి బొగడేవానికి నప్పుడే నొసఁగే ననుచు**
**చిడిముడి నీ దాసునికి చెప్పినట్టు సేసే ననుచు**
**బడినే శ్రీవేంకటేశ భక్తి సేసేవానికిని**
**వుడివోక కాచుకొని వుండువటే శ్రీహరీ** ॥కంబ॥

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య పరమాత్ముడైన శ్రీహరితో కాస్త చనువుగా యేమంటున్నారో వినండి. ఓ శ్రీహరీ! ఆనాడు స్తంభములో ఆవిర్భవించి హిరణ్యకశిపుని చంపి (ప్రహ్లాదుని కాచినావు. చిట్టడవి కొలనుకు వెళ్ళి గజేం(ద్ర వరదుడవైనావు. అన్నిచోట్లా, నీకిదే పనియటే, (ప్రభూ! దేవా! ఎవ్వడు రక్షించమని మొఱవెడితే, వాడి దగ్గరకు పరుగు దీస్తావు. నన్ను పేరుపెట్టి యెవ్వడు పిలుస్తాడోనని యెదురు చూస్తుంటావు. ఎవ్వడు నిన్నే దిక్కని తలచుకొంటాడో వాడిని కాపాడాలి, అని వువ్విళ్ళూరుతూ కాచుకొనవుంటావటే, శ్రీహరీ! స్వామీ! ఆపదలో వున్నవాడెక్కడున్నా శరణు శరణు సురేం(ద్ర వందిత అని పాడుతున్నాడేమోనని నీకు ఒకటే ఆరాటం. నన్ను సర్వకాల సర్వావస్థలలో ధ్యానించేవాడిని నేను కాకపోతే యెవరు సిద్ధంగా యెదుటనే వుంటారని, నీ తపన. పరవశంతో నిన్ను పూజించేవానిని నేను వహించుకోవాలని పాదములను చాచి, పరుగులెత్తుటకు నీకు ఆతృత వుంటూనేవున్నది. ఓపికతో యెవడు నీదయ యెప్పుడు కావాలంటాడోనని వేగిరపడుతుంటావు. శ్రీమన్నారాయణుడా! నిన్నేదన్నా కోరి, కీర్తించేవానికప్పటికప్పుడే వరాలిస్తావు. నీ దాసులు చెప్పినట్లే నీవు చేయటం, సాటిలేని విడ్డూరం. ఓ శ్రీవేంకటేశ్వరా! నీపై భక్తి వున్నవానికి, నీవెన్నడు తొలగక కాచుకొనివుంటావట. ఓ శ్రీహరీ! అందుకే నిన్ను నేను వొదలలేనయ్యా!

★ **ఉడివోని** – తొలగని ★ **పంబి** – అతిశయించి

సంఖ్య : 13 సంపుటము : XV పుట: 9 రాగం : బౌళి

**39 చదివేవి వేదము లాచారము మదిఁ బట్టదు**
**మదనాతురుఁడ నాకు మంచితన మేది** ॥పల్లవి॥

**ముట్ట యోగ్యము గానివి మోచితిఁ దోలు నెమ్ములు**
**అట్టె బ్రతికేననే ఆసలు బెట్టు**
**జట్టిగాఁ బ్రాణము తీపు చావంటే వెలుతు నేను**
**యిట్టి యజ్ఞానికి జ్ఞాన మెట్టు గలిగీని** ॥చదివే॥

**కావలె ననుచుఁ గోరి కడుపు నించిన రుచి**
**యావల హేయమై వెళ్లీ యేఁ జూడగానే**
**దావతి మన సందుకే తగిలీఁ గాని రోయదు**
**భావించి. నన్నెఱుఁగని భావ మెరిఁగీనా** ॥చదివే॥

**యోని గతుఁడనై పుట్టి యోనికి మగ్నుఁడనైతి**
**పూని లోకబండఁ డనే బు ద్ధిటిఁగీ**
**నేనా యెంత సి గ్గెఱుఁగ నీవే విచారించి కావు**
**శ్రీనిధి శ్రీ వేంకటేశ చేతిలోని వాఁడను** ॥చదివే॥

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య కీర్తన పశ్చాత్తాపతప్తుడు శ్రీహరితో యేమి మొఱపెట్టుకొంటున్నాడో ఆకర్ణించండి. ప్రభూ! జన్మతః వచ్చిన సంస్కారం వల్ల వేదములు చదివాను, కాని అవి విధించిన ఆచారములు నామతికెక్కవు. మంచితనమన్నదే నాలో లేదు. ఎల్లవేళలా కామాతురుడను. ఇంకా యెన్ని అవలక్షణాలో యేమి చెప్పనయ్యా? తాకటానికి కూడా యోగ్యతలేని వాటినన్నిటిని మోస్తున్నాను. తోలు తిత్తి లాంటి శరీరం. దాంటో హేయమైన ఒక యెముకలగూడు. కాని దాంట్లోనే కలకాలం వుండాలనే ఆశమాత్రం చావదు. ప్రాణంమీద తీపి చావంటే భయం మాత్రం పోనేపోవు. మరి ఇటువంటి అజ్ఞానికి జ్ఞానమెలా వస్తుంది? కమ్మగావుండే వంటకాలు నా శరీరంలోకి పోయి హేయమైన మలముగా మారుతోంది. మనస్సు సుఖాలు కావాలని, వెంపర్లాడుతుంది కాని వాటినెన్నటికి "ఛోత" అనుకోదు. వీటన్నిటిని భావించి నన్ను నేనే యెరుగను. మరి నిన్నెట్లా యెరిగెదనయ్యా? నా జన్మ సంభవించింది యోని నుండి. కాని అదే యోని అంటే వ్యామోహం నాకు. లోకంలోకెల్లా బండవాడిని నేనే. ఈనాడు శ్రీవేంకటేశుని కృపవల్ల బుద్ధెరిగి నేనంటే నాకే సిగ్గవుట లేదు. నీవే విచారించి నన్ను రక్షించు. నేనెలాగూ నీచేతిలోనివాడినే.

★ **దావతి** – దుఃఖిస్తుండే ★ **మదనాతురుడు** – కామవాంఛాలోలుడు





సంఖ్య : 57 సంపుటము : XV పుట: 38 రాగం : గుజ్జరి

**40 చెప్పఁబోతేఁ బస లేదు శ్రీపతిదాసులు నన్ను**
**తప్పక చేపట్టితేనే ధన్యుఁడ నే నైతిని** ॥పల్లవి॥

**భ్రమసి పొరలదోలు పై వేసుకొన్నవాఁడ**
**యెముకల యింటిలో ఇరవైనాఁడ**
**తమితోడ మలమూత్రతతులఁ బాయనివాఁడ**
**అమర మా కులగోత్ర మడుగ నేమిటికి** ॥చెప్ప॥

**పుట్టిన చో టడిగితే పూఁచి చెప్పరానివాఁడ**
**ముట్టరానిచోటనే మునిఁగేవాఁడ**
**చుట్టుకొన్న వెంట్రుకల జాబులకొప్పువాఁడ**
**వెట్టి మా యిల్లువరుస వెదక నేమిటికి** ॥చెప్ప॥

**నానుచున్న నోరిలోని నరాల నాలికవాఁడ**
**యే నిజమూ నెఱుఁగని యెడ్డవాఁడనూ**
**లోనుండి శ్రీవేంకటాద్రి లోకేశుఁడు నన్ను నేలె**
**తానకపు మా గుట్టు తలఁచ నేమిటికి** ॥చెప్ప॥

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య యేమంటున్నారో వినండి. నా గత జీవితం గురించి చెప్పబోతే, అది పస యేమాత్రం లేనిది. శ్రీపతిదాసులు తప్పక నన్ను చేపట్టి నాకు ధన్యత చేకూర్చారు. అయినా, నా గురించి చెప్పుకోటానికి మాత్రమేముంది చెప్పండి. జీవుడని పిలువబడే నేను భ్రమకు లోనై, పొరలున్న ఒక తోలు తిత్తిలో దూరి యెముకల గూటిలో ఇంటిని చేసికొని పాదుకొని వున్నాను. దాని నిండా మలమూత్రాలే. వాటిని కూడా యెప్పటికప్పుడు విసర్జించనిదే జీవించలేను. ఇంకా అర్థం లేకుండా నీ కులగోత్రాలేమని వీణ్ణి అడుగుతున్నారే మీరెంత వెఱ్ఱివాళ్ళు!!! నీవెక్కడనుంచి వచ్చి ఇక్కడపుట్టావురా? అంటే చెప్పలేను. నేను యెక్కడనుంచి పుట్టానో చచ్చేదాకా దానిమీదే వ్యామోహపడుతుంటాను. పోనీ అందంగా పుట్టానా అంటే... అదీ లేదు. ఒంటినిండా వెంట్రుకలు గుబురులాంటి కొప్పు... అదీ అద్దెకొంప లాంటి ఇల్లు. ఎప్పుడు వదలిపెట్టాల్సొస్తుందో తెలియదు. మరి ఈ యింటికోసం వెంపర్లాట యెందుకు, చెప్పండి. దీనినోటినిండా, నరాలే వున్న నాలుక ఒకటుంది. అది యెప్పుడూ చొల్లుతో నానుతూనే వుంటుంది. ఈ విధంగా నా గురించి ఒక్క నిజమూ తెలియని యెడ్డెవాడిని. శ్రీవేంకటేశ్వరుడు దీనినేలినంతకాలమూ మా స్థానపు గుట్టు గురించిన చింత, మాకేల?

★ **తానకపు** – స్థానము యొక్క ★ **జాబులకొప్పు** – గుబురుకొప్పు

సంఖ్య : 188 సంపుటము : XV పుట: 125 రాగం : శుద్ధవసంతం

41 చెల్లుబడీ కల్లలట చేఁత లివి నీవియట
బల్లిదుఁడ హరి మమ్ము భ్రమదెలుప వయ్యా ॥పల్లవి॥

వొకసస్యమునఁ బంట వొకకోటి కొండ లట
వొకపశువునందు పా లూరేదట
అకట కొందరవి అంతలో చవిగొనిన
సకలంబు దీరునట సటకు నిజమేదీ ॥చెల్లు॥

అన్నంబు గొనెడిదట యప్పటినాఁకలియట
తిన్ననై కొంతదడవు తృప్తినటా
కన్నులనే నిద్రలట కడఁగి మేల్కనుటయట
యిన్ని బొంకులజగము యెట్ల నమ్మెడిది ॥చెల్లు॥

కాయమట ప్రాయమట కాంతలట పురుషులట
రాయిడింపులె మతికి రతిసుఖమటా
యే యెడల శ్రీవేంకటేశ నీమాయ లివి
పాయునట నీదాసపరికరములకును ॥చెల్లు॥

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య శ్రీవేంకటేశ్వరుని మాయను వేనోళ్ళ పొగడుతున్నారు. ఎంతమాయ, యెంత భ్రమ, కల్పిస్తావయ్యా!! కల్లల్ని నిజాలు చేస్తావు, బొంకుల్ని నమ్మిస్తావు. క్షణంలో కరిగిపోయే రతి సుఖంతో పిచ్చిపుట్టిస్తావు. ఒక్క నీ దాసులు తప్పించి ప్రతివాడికీ హరిమాయ అసాధ్యము. ఒక పొలము విరగబండునట. దాని చుట్టూ వేలాది కొండలుంటాయట. ఒక పశువుకి అమృతధారల వంటి పాలు చేపితే వందల పశువులకి పాలురావు. అందరికి ఆ పాలే దిక్కంట. ఇదేమి నిజము స్వామీ!! అన్నం తిన్నప్పుడే తృప్తి. ఆ తరువాత మళ్ళీ మొదటికే, ఆకలి... తిండి... తృప్తి... మళ్ళీ ఆకలి. ఇది యెడతెగని పీకులాట. ఇంత బొంకులమారి జగమును సృష్టించావే... దీన్నెలా నమ్మగలనయ్యా? ఇక మమ్మల్ని చూడు. మాకీ పీడ తగిలించావేమయ్యా? దేహమట, దానికో యౌవనమట దానితో స్త్రీ పురుషులనే భేదం లేకుండా అందరికీ రతి సుఖమనే పిచ్చెక్కిస్తావట. ఒకేదారి వుంచావట. "అన్యధా శరణం నాస్తి, త్వమేవ శరణం మమ" అనే నీ దాసుల్ని మాత్రం యేమీ చేయవుట.

★ **చెల్లుబడి** – అధికారము ★ **సటకు** – కపటము



హరినే అడుగరో ఆమాట

సంఖ్య : 164 సంపుటము : XV పుట: 109 రాగం : భూపాళం

42 నీదాఁక వలెనా నిఖిలము వారికెల్ల
ఆది నీ దాసుఁడె చాలు నందరి రక్షించ ॥పల్లవి॥

నీ పాదమూలముల నిలిచిన జలములు
మోపుగా మోఁచె రుద్రుఁడు ముందు ముందె
కాపాడు నీ నామమునఁ గలిగిన మహిమచే
పైపై మునులు యిహపరములు గనిరి ॥నీదాక॥

పండేటి పాలవెల్లి నీ ప్రసాదమునఁ గాదె
దండిగా దేవతలెల్లా ధన్యులైరి
అండనె నీ సాకార మాతుమఁ దలఁచి కాదె
నిండిన యోగీంద్రులు నిత్యముక్తులైరి ॥నీదాక॥

చేరి నీ విహారమైన శ్రీ వేంకటాద్రి గాదె
కోరివరము లందరు కొల్లగొనిరి
ఆ రీతిఁ దాళ్లపాక అన్నమయ్యఘనుఁడాయ
వారివారమైన నేము వహికి నెక్కితిమి ॥నీదాక॥

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య వేంకటనాథునితో యేమని అంటున్నారో చిత్తగించండి. స్వామీ! నాలాంటి అల్పప్రాణిని రక్షించటానికి నీదాకా రావాలా? మాబోటివాళ్ళందరికీ నీ దాసులే చాలు, నీవు రక్షించటానికి యే గజేంద్రుడో, ద్రౌపదియో వుంటూనే వుంటారు. నీపాద జలమైన బ్రహ్మకమండలంలోని జలము ఆకాశగంగయై శంకరుని జటాజూటమున మోయబడుచున్నది. మునీశ్వరులందరూ ఇహమున నిత్యానందము పరమున బ్రహ్మానందమును పొందిరి, దేనివలన? నీ నామజపమువలన. నీవు పవ్వళించు క్షీరసాగరము కృపజేత దేవతలంతా ధన్యులైరి. నీ సాకార రూపమును ఆత్మలో స్మరించుట చేతనే కదా! యోగీంద్రులందరూ నిత్యముక్తులైనారు. ఇక మానవులు మాత్రం తక్కువ తిన్నారా? స్వామీ! నీ విహారస్థలమైన శేషాచలమును చేరుకొనే కదా! వాళ్ళంతా నీ నుంచి కోరిన వరాలను కొల్లగొట్టుకొన్నారు. అంతెందుకు ప్రభూ! ఆనాడు తాళ్ళపాక అన్నమయ్య నీమూలంగా ధన్యుడైతేనేకదా! ఆయన అనుయాయులమైన వారివారమెల్లా గణుతికెక్కితిమి. శ్రీ వేంకటేశా ఈ ఆకలికాలంలో కూడా నాబోటి వారు, వారి కీర్తనలవల్ల నీ సేవాభాగ్యము పొందుచున్నాము.

★ **నిఖిలము**– జగము ★ **పాలవెల్లి** – క్షీరసాగరము

సంఖ్య : 385 సంపుటము : XV పుట: 259 రాగం : బౌళి

**43 పురుషోత్తమా అన్నిటిలో పూసలలో దారమవూ**
**వెర వెఱిఁగి ని న్నేపొద్దును సేవించఁగవలెఁ గాని ॥పల్లవి॥**

**కదలును గాలి నీవు కదలించితే**
**పొదలును సస్యములు నీవు పొదలించితే**
**వెదకితే కీలు నీవే విశ్వంబునకు**
**పదిలముగా నిను వెదకి పట్టఁగవలెఁ గాని**

**కాలముఁ గర్మములో నీవు కానరాక వుండి**
**నేలయు మిన్నును నీవే పాలింపుచున్నాఁడవూ**
**నీ లీలలైన బొమ్మలాట లివి నీచేతనాడీని**
**కోలుముందుగా నీ సాకారము కోరి చూడవలెఁగాని**

**యిత్తువు వరములు నీవే యిటు శ్రీవేంకటగిరిని**
**మొత్తమై యలమేల్మంగతో ముద మలరఁగాను**
**బత్తితో నినుఁ గొలిచినవారికి పరుసవేదివి నీవే**
**కొత్తలుగా నిన్నే నమ్మి కొలిచి బ్రదుకవలెఁగాని**

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య ఈ అధ్యాత్మ కీర్తనలో భగవద్గీతావాక్యాన్ని ప్రవచిస్తున్నారు. పురుషోత్తముడైన శ్రీహరి హారములోని పూసలను ఒకటిగి సంధించే దారము యెలా కనబడదో, ఆ విధంగా తానూ అగోచరుడు కాని సూత్రధారి. మానవుడు ఈ జన్మబంధాలనుండి తరించాలంటే ఓ జగన్నాథా! నిన్ను అన్ని వేళలా ధ్యానించవలసినదే. మరోదారి లేదు. నీవు కదలమంటేనే గాలి కదులుతుంది. నీవు పండమంటేనే పొలాలు పండుతాయి. ఈ విశ్వానికి నీవు “కీలు” వంటివాడవు. నీవు అంత తేలికగా కనబడతావా? జాగ్రత్తగా వెదకి నిన్ను పట్టుకోవాలి. కాల కర్మాదులలో నీవు కానరాక వుంటావు. కాని ఈ లోకపాలకుడవు నీవే. అనంతమైన ఆకాశమంతా నీవే పాలించుచున్నావు. అందుకే ఖగోళములోనిదేదీ భూమిని తాకుట లేదు. నీవు తలచుకొన్ననాడు ఏదైనా జరిగి తీరుతుంది. నీ చేతిలోని బొమ్మలాట ఇది. మమ్మల్ని ఆడించి నీవు వినోదిస్తుంటావు. మునుముందుగానే నీ సాకార దర్శనాపేక్ష వుండనిదే అది జరిగేపనికాదు. అలమేల్మంగను యెదలోనే నిలుపుకొన్న శ్రీవేంకటేశ్వరుడవై నీవు మాకు కోరిన వరములన్నీ అనుగ్రహించుచున్నావు. భక్తితో నిన్ను కనుగొన్న వారికి నీవు పరుసవేదివి. నిన్ను నమ్మి కొలుచుచు బ్రతుకుగడుపవలెను.

★ **పరుసవేది** – దీనితో తాకిన యేలోహమైనా బంగారమగును

★ **కీలు** – కదలికకనుకూలమైన అమరిక





సంఖ్య : 18 సంపుటము : XV పుట: 15 రాగం : శుద్ధవసంతం

**44 మఱఁది యనుచు ధర్మజుఁడు భ్రమసునట**
**యెఱుక తోడి వివేక మెవ్వరియం దున్నది ॥పల్లవి॥**

**గరుడవాహన మెక్కి ఘనబాణుని నరికి**
**తిరిగినా నమ్మరైరి దేవుఁడ వని**
**నరకాసురునిఁ జంపి నాతులఁ బదారువేల**
**వెరసి పెండ్లాడినది వివేకించరైరి ॥మఱది॥**

**బలుశంఖచక్రములు పట్టి బాలకులఁ దెచ్చి**
**తెలిపినా నమ్మరైరి దేవుఁడ వని**
**సొలసి విశ్వరూపము చూపి అగ్రపూజగొని**
**వెలయ నీ మహిమలు వివేకించ రైరి ॥మఱది॥**

**పక్కన ద్రౌపదిఁ గాచి బ్రహ్మచే మొక్కించుకొని**
**దిక్కైనా నమ్మరైరి దేవుఁడ వని**
**దక్కి శ్రీవేంకటేశ యిందరికి వరము లిచ్చి**
**వెక్కసమైతివి నాఁడు వివేకించ రైరి ॥మఱది॥**

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య చెప్పిన ఈ కీర్తన ప్రేరేపకుడు, సాక్షాత్తూ అన్నమయ్యేనని ఆయన కీర్తనలనాస్వాదించిన నాబోటి సామాన్యుడు చెప్పగలిగిన సత్యం. దేవదేవా! తమ కనులయెదుటే నీవన్ని మహిమలు చూపినా, ఆ ద్వాపరయుగం అజ్ఞానులు నీవే శ్రీహరివి అని గ్రహించలేకపోయారు. అవనికి దిగివచ్చిన యమధర్మరాజు పుత్రుడు కూడా, నీవు తన మఱది వనే భ్రమించాడు. ఇక వివేకము యెవ్వరియందున్నది? ఆనాడు గరుడ వాహనమెక్కి ఘనుడైన ఈశ్వర వరప్రసాది బాణాసురిని నరికి తిరిగినా, విష్ణుడవని నమ్మలేకపోయారు. నరకాసురుని వధించి వాడు చెఱబట్టిన పదియారువేలమంది రాచకన్నెలను పదియారువేల కృష్ణులై పెండ్లాడినా నీవు శ్రీహరివని వివేకించరైరి. శంఖచక్రములను పట్టి యముని నడిగి గురుపుత్రుని బ్రతికించి చూపినా నారాయణుడవని నమ్మరైరి. కురుసభలో ధృతరాష్ట్రునికి దివ్యదృష్టినిచ్చి విశ్వరూపం చూపించినా మాధవుడవని నమ్మనేలేదు. నీ మహిమను వివేకించలేకపోయారు. ఆనాడు నిండు పేరొలగమున ద్రౌపదికి అక్షయవస్త్రములనొసగినా, బాలుడవైన నిన్ను బ్రహ్మదేవుడే ప్రస్తుతించినా నా దిక్కు నీవే అనినా, నమ్మరైరి నీవే శౌరివని. ఈనాడు శ్రీవేంకటేశ్వరుడై ఇందరికి వారు కోరిన వరాలిస్తున్నా కొందరు దౌర్భాగ్యులు వివేకించలేరైరి. ఏమి విష్ణు మాయ ప్రభూ!

★ **వెక్కసము** – దుర్లభము ★ **వెరసి** – లెక్కకు చూపి

సంఖ్య : 354 సంపుటము : XV పుట: 238 రాగం : బౌళి

**45 మరియు మతియుఁ బలుమారు నీకే శరణు**
**అతిముతి సకలాంతర్యామీ శరణు** ॥పల్లవి॥

**సరుస మూర్తిత్రయ శరీరానికి శరణు**
**నిరుపమపంచభూతనిలయా శరణు**
**పురిగొన్న చతుర్దశభువనాధారా శరణు**
**గరిమె నింతకు మూలకారణమా శరణు** ॥లల॥

**పలుకఁగరాని పరబ్రహ్మమా నీకే శరణు**
**అలవి మీఱినట్టి కాలాత్మకా శరణు**
**విలసిల్లఁ బొడ సూపే విశ్వరూపమా శరణు**
**సలలితబ్రహ్మాండజనకా శరణు** ॥లల॥

**దినకరకోటికోటి తేజమా నీకే శరణు**
**సనకాది యోగీంద్ర సన్నుతా శరణు**
**మునికైన యలమేలుమంగ విభుఁడా శరణు**
**ననుఁగాచే శ్రీవేంకటనాయకా శరణు** ॥లల॥

**భావదర్పణము:**

ఇది పెదతిరుమలయ్య వినిపించిన చక్కని శరణాగతి, ఆస్వాదించండి. సంభ్రమముగా సకలాంతరాత్మలలో స్థితుడవైన శ్రీనివాసా! శరణు. పలుమార్లు నీకే శరణు వేడుచున్నాను. నన్ను రక్షించు. త్రిమూర్తులకు విభిన్న శరీరములను, విభిన్న తత్త్వములను (సత్త్వ రజస్తమోగుణములు) ప్రసాదించిన పరమాత్మా! శరణు. భూమి, గాలి, నీరు, తేజస్సు, ఆకాశము - అను పంచభూతములను నిర్మించి, నియంత్రించుచున్న నీకే శరణు. పైన ఏడు క్రింద ఏడు మొత్తము పదినాల్గు భువనములను సంరక్షించుచున్న ప్రభూ! శరణు. కనులయెదుటనే, గడచిపోవు కాలమే స్వరూపమైన అగోచరా! శరణు. విశ్వరూపుడవై విలసిల్లె విశ్వమూర్తీ! శరణు- సమస్తము నెలకొన్న ఈ బ్రహ్మాండ సృష్టికర్తా! నీకే శరణు జొచ్చితిని. కోటి సూర్యుల సమూహములు ఒక కోటి వుంటే యెంత తేజస్సు వుంటుందో, అట్టి తేజోమూర్తీ! శరణు. సనకాదిమునిస్తుత్యా శరణు. మాబోంట్లను కాపాడుటకు దేవి అలమేల్మంగను వురముపై నిడుకొనిన తిరుమల వేంకటనాయకా! శరణంటిమయ్యా నీకు పురుషోత్తమా!

★ **అతిముతి** - సంభ్రమము ★ **మనికైన** - వసించిన



హరినే అడుగరో ఆమాట

సంఖ్య : 416 సంపుటము : XV పుట: 280 రాగం : కుంతలవరాళి

**46 మానరాదు నీ కింక మముఁ గావవలెను**
**పేనిపట్టి నీకు నీవే బిరుదులై వున్నవి** ॥పల్లవి॥

**సరవి నిన్ను భక్తరక్షకుఁడని నారదుఁడు**
**పరువడి లోకములఁ బాడిపాడి చాటినాఁడు**
**సరగ నీ యర్థములకు శాసనాలై వేదములు**
**మొరయుచు బ్రహ్మనాల్గు మొగముల నున్నవి** ॥మాన॥

**శరణాగత వజ్రపంజరుఁ డని వాల్మీకి**
**సురలకు రామకథ చూపి చెప్పె గుఱిగాను**
**పొరి నీ సుద్దు లివే పురాణపత్రికలై**
**పెరుగుచు వ్యాసుల పెట్టెలలో నున్నవి** ॥మాన॥

**తారకబ్రహ్మ మవని తగఁ గాశిలో శివుఁడు**
**యేరుపరచి ప్రాణుల కెప్పుడుఁ జెప్పుచున్నాఁడు**
**యీ రీతి శ్రీవేంకటేశ యిందులకు సాక్షులు నీ వరాలు**
**ఆరూఢి గరుడగంభ మంద నేఁ డున్నవి** ॥మాన॥

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య శ్రీహరిని వేడుకొంటున్న పద్ధతిని చూడండి. ప్రభూ! నీవెంత జగన్నిర్వాహకుడవైనా మమ్ము రక్షించుట మానరాదు. పనివడి నీదాసులు నీకిచ్చిన బిరుదులే నీ దాతృత్వముగా వున్నవి. నీవంటి దాతవుండడనేకదా! పలువురు నిన్ను కీర్తించినారు. నీవు భక్త రక్షకుడవని యేనాడో నారదుడు నిన్ను పాడి శ్లాఘించినాడు. అన్నిలోకములలో పరుగు పరుగున చాటినాడు. బ్రహ్మదేవుని నాల్గు మొగములూ, నాలుగు వేదములను వల్లించి ఇదే నీ తత్త్వమని చాటినాడు. ఓ దేవదేవా! నీవు శరణాగతులకు వజ్రపంజరము వంటి, రక్షకుడవని వాల్మీకి మహర్షి తాను రచించిన రామాయణములో చాటినాడు. దేవతలు కూడా ఆ రామకథను పాడుకొంటారు. వ్యాసుడు తన భాగవతములో చెప్పిన నీ కథలే పురాణములై జగతిలో వర్ధిల్లు చున్నవి. సాక్షాత్తుగా పరమశివుడే నీవు తారక బ్రహ్మవని కాశీనగరమున చాటి, అక్కడ మరణించినవారికి రామనామము ప్రాణముపోవు సమయమున ఉపదేశించి మోక్షప్రాప్తి గలిగించుచున్నాడు. ఈ విధముగా, వో శ్రీవేంకటేశ్వరా! నేను పైజెప్పినవాటికి సాక్షులు నీ భక్తులకు నీవిచ్చేవరాలే. అవన్నీ నేటికీ, ఎక్కిన నీ గరుడ ధ్వజమున వున్నవి.

★ **ఆరూఢి** - ఎక్కినదై ★ **పెట్టెలలో** - భాండాగారములలో

సంఖ్య : 157  సంపుటము : XV పుట: 104  రాగం : మలహరి

**47** వాదము లేఁటికి వలసిన వారికి
వేదము గలుగఁగ వెల్లి విరాయ ||పల్లవి||

దైవం బొకఁడె తత్త్వజ్ఞానికి
భావింపఁ బలువురు భ్రాంతునికి
వేవేలకు మరి విత్తు వొక్కటే అది
కావఁగఁ బూవఁగ ఘనమైనట్లు ||వాదము||

భువి సాకారము పూర్ణజ్ఞానికి
అవల నిరవయవ మధమునికి
అవళు గలిగికా అష్టపుత్రులును
భవములు శ్రీహరిపాలనె కలిగె ||వాదము||

శరనాగతియే శాస్త్రజ్ఞానికి
సరవిఁ గర్మమె జడునికిని
నిరత శ్రీవేంకటనిలయు మాయ లివి
యిర వెఱుఁగు వారి కిహమే పరము ||వాదము||

**భావదర్పణము:**

పెదతిరుమలయ్య ఈ చక్కటి కీర్తనలో యేమంటున్నారో వినండి. దేవుడు ఒక్కడేనా? ఆయన సాకారుడా, నిరాకారుడా? శరణాగతి మేలైనదా, లేక శాస్త్రజ్ఞానముతో పరమాత్మనెరుంగవలెనా? యజ్ఞయాగాలవల్ల పరంధామము పొందవచ్చునా? భగవంతుడు వలసిన వారికి ఈ తర్కమీమాంసలెందుకు? జ్ఞానమే చాలు అనుకొనేవారికి వేదము లేనాడో పరమాత్మ తత్త్వాన్ని విశదపరచాయి. నిజమైన తత్త్వజ్ఞానికి దేవుడు ఒక్కడే. భ్రాంతిజెందే పామరునికే అనేకమంది దేవతలు. వేల కొలది వ్రేళ్ళున్న వృక్షానికైనా విత్తనం ఒక్కటే కదా! పైగా, విత్తు కేవలం ఒక చిన్న గింజ. అదే కాచీ, పూచీ, శాఖోపశాఖలై వ్యాపించినట్లు పరమాత్మ తత్త్వం విస్తరించింది. పరమాత్మ పూర్ణుడని గ్రహించినవారికి ఆయన సాకారుడే. అణువణువున ఆయనే వున్నాడు. మధ్యములు ఆయనెక్కడో వైకుంఠంలో వుంటాడంటారు. అష్ట ప్రకృతులతో వ్యాపించినవాడైనందున అవతారాలూ అవతార పరిసమాప్తులు ఆయనకు అంటకట్టబడినవి. శాస్త్ర విజ్ఞానికి విష్ణువు శరణాగతియే ఉత్తమోత్తమము. జడుడైనవానికి యజ్ఞయాగాది కర్మకాండ వలన పరమాత్మ దిక్కవుతాడు అంటాడు. ఇదంతా మాయకల్పించిన భ్రమ. శ్రీవేంకటేశ్వరుని వునికి తెలిసినవానికి ఆయనే ఇహమూ, పరమూ.

★ **కావగబూవగ** – చెట్టు కాయాలన్నా, పూయాలన్నా ★ **వేవేలకు** – అనేకములకు





రచయిత:

## అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు




| | | |
|---|---|---|
| పిలవండి | : | **అమరవాది సుబ్రహ్మణ్య దీక్షితులు** |
| పుట్టింది | : | **9-6-1945** |
| చదివింది | : | **ఎం.టెక్.** |
| ఉండేది | : | **ఫ్లాట్ నెం. 5., ప్లాటు నెం. 61,<br>సిద్దార్థ అపార్ట్‌మెంట్స్, సిద్ధార్థనగర్.** |
| రంధి | : | **భగవన్నామ సంకీర్తన** |
| నచ్చింది | : | **శాస్త్రీయ సంగీతం** |
| నచ్చంది | : | **నక్కజిత్తులు** |
| మెచ్చింది | : | **సజ్జన సాంగత్యం** |
| లింగండి | : | 00919393021360 |
| చదవండి | : | www.geetadeksha.com |
| ఇవ్వండి | : | e-mail : geetadeksha@gmail.com |